## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:256 | గురువారం ఏప్రిల్ 16, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఆప్ రాజ్యసభ సభ్యుడు అశోక్ మిత్తల్ ఇంటిపై ఈడీ దాడులు



ఆప్ రాజ్యసభ సభ్యుడు అశోక్ కుమార్ మిత్తల్ ఇంటిపై ఈడీ దాడులు చేసింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం ఉల్లంఘన ఆరోపణలకు సంబంధించి మిత్తల్ నివాసం సహా.. ఆయనకు సంబంధించిన పలు వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సోదాల (జుణ ఘఱసం)పై వివరణాత్మక ప్రకటనను త్వరలో వెల్లడిస్తామన్నారు. వ్యాపారవేత్త, విద్యావేత్త అయిన అశోక్ కుమార్ మిత్తల్ లవ్లీ గ్రూప్‌నకు అధిపతిగా ఉన్నారు. ఈ గ్రూప్ ఒక యూనివర్సిటీని నడుపుతోంది.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంటులో గళమెత్తడానికి తమ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా భయపడుతున్నారనే కారణంతో.. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ ఆయనను రాజ్యసభలో తమ పార్టీ ఉపనేత స్థానం నుంచి తొలగించింది. ఆ హోదాలో పంజాబ్ ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఈ నియామకం జరిగిన కొద్ది రోజుల్లోనే ఆయన నివాసంలో ఈడీ దాడులు చేపట్టడం గమనార్హం. పేజి 2లో ▶

# ఈ 9 పనులు

## చేస్తామని మాటివ్వండి: మోదీ

- నీటి పొదుపు: నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడటం.
- పరిశుభ్రత: బహిరంగ ప్రదేశాల్లో శుభ్రతను పాటించడం.
- పర్యావరణం: 'అమ్మ పేరుతో ఒక మొక్క' నాటడం.
- స్వదేశీ నినాదం: 'వోకల్ ఫర్ లోకల్' ద్వారా స్థానిక వస్తువులనే ప్రోత్సహించడం.
- పర్యాటకం: దేశీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేయడం.



ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఆదిచుంచనగిరి మఠాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 9 పనుల గురించి మోదీ హామీ తీసుకున్నారు.

"మీ నుంచి నాకు తొమ్మిది హామీలు కావాలి. వికసిత్ కర్ణాటక కోసం మీరంతా నాకు వాటిపై ప్రమాణం చేయండి. ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధి వేగంగా జరుగుతుంది" అని మోదీ వెల్లడించారు. ప్రధాని అడిగిన హామీలు ఏంటంటే..

నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడదాం.
పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిద్దాం
అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.
'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుదాం. పేజి 2లో ▶

## కాల్పుల విరమణ గడువు పొడిగించే ఛాన్స్ లేదు

**శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం**

**ట్రంప్ మరోమారు కీలక**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. పేజి 2లో ▶

# సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్ భేటీ

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డితో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఈ భేటీలో చర్చిస్తున్నారు. నామినేటెడ్ పదవుల భర్తీ, పదవీకాలం ముగిసిన కార్పొరేషన్ ఛైర్మన్ల రెన్యూవల్‌పై చర్చించారు. సీనియర్ నేత జీవన్‌రెడ్డి పార్టీ మార్పు, జగిత్యాల నియోజకవర్గంలో పరిణామాలపై కూడా ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. మంత్రులపై, ప్రభుత్వంపై విపక్షాలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై ఈ భేటీలో చర్చించారు. సీఎం నివాసంలో ఈ భేటీ కొనసాగుతోంది.




## తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్

- కీలక బాధ్యత: పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్ నియామకం.
- రాష్ట్ర నాయకత్వం: ఏపీ తెదేపా అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు కొనసాగింపు.



మిగతాది 2లో

## వడగాలులు, ఎండలతో జాగ్రత్త




- పిడుగులతో కూడిన వర్షాల సమయంలో ఇంటివద్దనే ఉండాలి..
- తుఫాన్లు వరదల సమయంలో అంటువ్యాధులతో జాగ్రత్త
- ఇంటి పరిసరాలు అనేవి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి..
- ప్రకృతి విపత్తుల నుండి కాపాడుకోవడానికి సూచనలు తప్పక పాటించాలి..
- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్

ఎండ తీవ్రతకు, వడగాల్పులకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణహాని నుండి కాపాడుకోవచ్చునని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు. తలనొప్పి, తలతిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్ వంటివి వడదెబ్బ లక్షణాలుగా గుర్తించాలని ఆయన చెప్పారు. వడగాల్పుల నుండి రక్షణ కొరకు టోపీ, రుమాలు, తెలుపు రంగు కాటన్ వస్త్రాలను వినియోగించాలన్నారు. కళ్ల రక్షణ నిమిత్తం నాణ్యమైన సన్ గ్లాసెస్ వినియోగించాలన్నారు. ఇంటివాతావరణం చల్లదనం కోసం ఇంటి పై కప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ వంటి అంశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేడపై మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్ భవనాలను చల్లగా ఉంచుతాయని చెప్పారు. మొక్కలు ఉష్ణ తాపాన్ని తగ్గిస్తాయని సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా వేడి గాలుల నుండి ఉపశమనం లభించి చల్లని వాతావరణం అలముకుంటుందని చెప్పారు. వర్షం పడిన సమయంలో పిడుగుపాటుకు గురి కాకుండా తక్షణం జాగ్రత్తలు తీసుకోవాలని అయన సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడే సమయంలో ఇంటిలోనే ఉండాలని ఆయన సూచించారు. ఉరుముల సమయంలో సముద్రము, కొలనులు, చెరువుల దగ్గర ఉంటే వెంటనే దూరంగా వెళ్లాలన్నారు. రేకు లోహము కలిగిన నిర్మాణాలకు దూరంగా ఉండాలన్నారు. ఉరుముల శబ్దం వినగానే పొలాల్లో పనిచేసే రైతులు, పేజి 2లో ▶

## కృష్ణపట్నం పోర్టు విస్తరణ పనులపై మంత్రి బీసీ జనార్దన్ సమీక్ష



- నెల్లూరు జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పర్యటించారు.
- ఈ సందర్భంగా 'అదానీ కృష్ణపట్నం' పోర్టును పరిశీలించారు.

2లో..

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో తెరపైకి కొత్త పేరు



2లో..

- మొయినాబాద్ డ్రగ్స్ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.

## పంజాగుట్ట వద్ద కారులో చెలరేగిన మంటలు



2లో..

## మూడేళ్ల క్రితమే అభిప్రాయం చెప్పాం..

**అందులో మార్పు లేదు: కేటీఆర్**



హైదరాబాద్: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరిగితే సహించేది లేదని.. బలమైన ప్రజా ఉద్యమం వస్తుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పునర్విభజన ప్రక్రియపై ఎక్స్ వేదికగా స్పందించిన కేటీఆర్.. 2023 సెప్టెంబర్‌లో తాను చేసిన పోస్టును ట్యాగ్ చేశారు. మూడేళ్ల క్రితం బీఆర్ఎస్ అభిప్రాయం చెప్పామని.. అందులో మార్పు లేదని స్పష్టం చేశారు. పేజి 2లో ▶

## ఏపి ఇంటర్ ఫలితాలు విడుదల

- మొదటి సంవత్సరంలో 77 శాతం
- రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్
- ఫలితాల్లో అమ్మాయిలదే హవా



ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. పేజి 2లో ▶

## ఐ ఎన్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము ఆధ్వర్యంలో సూర్యపేట జిల్లాలో ముఖ్య సమావేశం




జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 16 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

సూర్యాపేట అత్‌బష సమావేశానికి బయలుదేరిన గోడౌన్ హమాలీ ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మత్స్య సహకార సొసైటీ కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల రాము ముదిరాజ్, మేస్త్రి శీల వెంకన్న, తదితరులు,

## ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సర్పంచ్ రూ.10 వేలు సాయం



వెల్దండ,ఎప్రిల్,16(జనసముద్రం న్యూస్)

ఇబ్రహీంపట్నం లోని గురుకుల కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోతేపల్లి గ్రామ విద్యార్థిని ఎనుముల హాసినికి 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించింది.దీంతో ఆ గ్రామ సర్పంచ్ తగుళ్ళ కొండలు యాదవ్ పై చదువులకు మంగళవారం ప్రోత్సాహక బహుమతిగా రూ,10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం విద్యార్థినిని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు పై చదువులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు వావిళ్ళ యాధగిరి యాదవ్, ఉడుత శివ యాదవ్, ఉడుత బాలస్వామి యాదవ్ మరియు శ్రీను, ధశరథం,చిన్న సైదయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా వి.రాములు బాధ్యతల స్వీకరణ,



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 15, 2026:

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా వి.రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

## కరీంనగర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

● ఘనంగా నివాళులర్పించిన పోలీస్ కమిషనర్

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత గౌరవప్రదంగా నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. సమానత్వం, న్యాయం మరియు సౌభాతృత్వం ప్రాతిపదికన సమాజాన్ని స్థాపించడానికి ఆయన చేసిన నిరంతర పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ

## వడగాలులు, ఎండలతో జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి

బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలన్నారు. కారు, బస్సు లోపల ఉన్నవారు వెంటనే అన్ని డోర్స్ మూసివేయాలి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం ఉన్నప్పుడు మెడవెనుక జుట్టు నిక్క బొడవడం లేదా చర్మం జలదరింపు ఉంటె మెరుపు పిడుగు రావడానికి సూచనగా భావించాలి. బహిరంగ ప్రదేశాల్లో ఉండి సురక్షిత ప్రదేశాలకు వెళ్లే అవకాశం లేకుంటే రబ్బరు చెప్పులు ధరించి చెవులు మూసుకుని తలను నేలకు తగలకుండా మోకాలిపై కూర్చోవాలన్నారు. దీనివల్ల ఉరుములు మెరుపులు నుండి రక్షణ పొందవచ్చునని చెప్పారు. ఉరుముల సమయంలో ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు తలుపులు మూసివేయాలి. ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకూ ఇంట్లోనే ఉండి రక్షణ పొందాలని సూచించారు. పిడుగు బాధితులను తాక వచ్చునని చెప్పారు. సత్వరమే వారికి సహాయం అందించవచ్చునని చెప్పారు. పిడుగు బాధితుని వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ఉరుములు మెరుపులు సంభవించినపుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదన్నారు. ఎలెక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, ఛార్జ్ డ్ ఫోన్స్, మొబైల్ ఫోన్స్ వినియోగించరాదన్నారు. పిడుగులా సమయంలో స్నానం చేయడం, చేతులు కడగడం, నీటిలో ఉండడం లాంటివి చేయరాదన్నారు. మోటారు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలన్నారు. వాహనంలో ఉండి ఉంటే లోహపు భాగాలను తాకరాదన్నారు. ఎండ తీవ్రత నుండి కాపాడుకోవడానికి గాను వీలైనంత వరకూ ఇంట్లో ఉండాలి. తరుచూ నీటిని త్రాగుతూ ఉండాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగాలి. తరుచూ వాతావరణం సమాచారం తేలుకుంటూ ఉండాలి అందులకు గాను న్యూస్ అనేది వాచ్ చేయాలి. ఎండలో నుండి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరి నీరు వంటివి తీసుకోవాలి. ఎండలో బయటకు వచ్చినపుడు తలతిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుని సంప్రదించాలన్నారు. ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోవాలి. ఫ్యాన్ వాడాలి. చల్లని నీటితో స్నానం చేయాలి. ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. నలుపురంగు మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. ఎండ సమయంలో శారీరక శ్రమతో కూడిన పనులు చేయరాదు. బాలింతలు, వృద్దులు, చిన్నపిల్లలు ఎండ సమయంలో బయట సంచరించరాదు. వీరిపై ఎండ ప్రభావం కనపడే అవకాశం ఉంటుంది. శరీరాన్ని డీ
హైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటేడ్ శీతల పానీయాలు మానుకోవాలి. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్థాలు తీసుకోరాదు. ప్రకాశించే బల్బులను వినియోగించడం మానుకోవాలి. అవి అనవసరపు వేడిని విడుదల చేస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు. తుఫాన్, వరదల సమయంలో టెలివిజన్ రేడియో ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే ప్రమాద స్థలం వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలి. తుఫాన్ వరదల సమయంలో ముందుగానే విలువైన వస్తువులు, పత్రాలు, నగదుతో సురక్షిత ప్రదేశంలో తలదాచుకోవాలి. సహాయక చర్యల్లో పాల్గొనే అధికారులకు సహకరించాలన్నారు. ప్రభుత్వ సూచనలు అందుకున్న పిమ్మట మాత్రమే ఇళ్లకు తిరిగి వెళ్లాలన్నారు. తుఫాన్ లు వరదల తర్వాత అంటువ్యాదులు నిరోధించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. తుఫాన్ లు, వరదల సమయంలో కాల్వలకు వంతెనలకు అడ్డుపడిన చెత్తను తొలిగించాలి. సముద్ర నదీతీర ప్రాంతాలకు వెళ్ళరాదు. చేపల వేటను మానుకోవాలి. నదులు దాటే ప్రయత్నం చేయరాదు. పాడుపడిన ఇళ్ళు చెత్తా చెదారం నుండి దూరంగా ఉండాలి. విద్యుత్ పరికరాలను వినియోగించరాదు. వరద నీటి ద్వారా వచ్చే విష జ్వరాల నుండి జాగ్రత్తలు తీసుకోవాలి. అంటువ్యాదులు వ్యాపించకుండా వరదనీరు కలుషిత నీరు నుండి దూరంగా ఉండాలి. ఇళ్లకు ఉన్న పగుళ్ళను పరిశీలించి తదుపరి లోపలకు వెళ్ళాలి. ఇంట్లో ఉన్న విద్యుత్ ఉపకరణములు ఆఫ్ చేయాలి. తడిచిన విద్యుత్ వస్తువులు తాకరాదు. ప్రకృతి విపత్తులు అయిన ఎండలు, వడగాలులు, తుఫాన్ లు, వరదలు, పిడుగులు, ఉరుములతో కూడిన వర్షాలు సమయంలో అత్యంత జాగరూకత వహించాలని ఆయా సమయాల్లో విపత్తుల నిర్వహణ సంస్థ వారు జారీ చేసిన రక్షణ చర్యలను పాటించాలని అప్పుడు ప్రాణాపాయం నుండి రక్షించుకోవచ్చునని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేసారు.

## మూడేళ్ల క్రితమే అభిప్రాయం చెప్పాం..

మొదటిపేజీ తరువాయి

పునర్విభజనలో అన్యాయం జరిగితే దక్షిణాదిలో బలమైన ప్రజా ఉద్యమం వస్తుందని నాడు కేటీఆర్ తెలిపారు. దేశంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాల ప్రతినిధులుగా ఉండడం గర్వకారణమన్నారు. దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదికలో తమ ప్రజల గొంతుక, ప్రాతినిధ్యాన్ని అణచివేస్తే చూస్తూ మౌన ప్రేక్షకులుగా ఉండలేమని పేర్కొన్నారు. ఢిల్లీ పాలకులు తమ మాటలు వింటారని, న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు నాడు కేటీఆర్ తెలిపారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో తెరపైకి కొత్త పేరు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మొయినాబాద్ డ్రగ్స్ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో కొత్త పేరు తెరపైకి వచ్చింది. గతేడాది డ్రగ్స్ ఓవర్ డోస్‌తో కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో మృతి చెందాడు. కేదార్‌తో రోహిత్‌రెడ్డి సోదరులకు సంబంధాలు ఉన్నట్లు కస్టడీ రిక్వెస్ట్ కాపీలో పోలీసులు వెల్లడించారు. కేదార్‌కు రోహిత్‌రెడ్డి మధ్య అనేక లావాదేవీలు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతాల నుంచి కేదార్‌కు రూ.25 లక్షల లావాదేవీలు గుర్తించినట్లు తెలిపారు.

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి



రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి: మోదీ

మొదటిపేజీ తరువాయి

జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేద్దాం.
రసాయనాలు లేకుండా పంట సాగు చేద్దాం.
ఆహారంలో మిల్లెట్స్‌ని భాగం చేసుకుందాం.
నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిద్దాం.
ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుతూ, ప్రకృతికి సేవ చేద్దాం
ఇక, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని గుర్తుచేశారు.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: తెదేపా కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది.
సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు.
29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు
జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10
రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77.
ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్.
రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం.
జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు
185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించిన తెదేపా
బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు
2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి కమిటీల కూర్పు చేపట్టిన చంద్రబాబు

## కృష్ణపట్నం పోర్టు విస్తరణ పనులపై మంత్రి బీసీ జనార్ధన్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు: నెల్లూరు జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 'అదానీ కృష్ణపట్నం' పోర్టును పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోర్టు విస్తరణ పనులపై చర్చించారు. కంటెయినర్ టెర్మినల్ పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై మాట్లాడారు.
ఎగుమతి, దిగుమతి సామర్థ్యాలు పెంచే విధంగా పోర్టు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. పోర్టు కార్యకలాపాలు పెరగడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అంతకుముందు ముత్తుకూరు బస్టాండ్ సెంటర్‌లో 'అన్న క్యాంటీన్' ప్రారంభించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

## పంజాగుట్ట వద్ద కారులో చెలరేగిన మంటలు

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: బేగంపేటలో ప్రయాణిస్తున్న ఓ కారులో అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. వరంగల్ నుంచి మణికొండ వైపు వెళ్తున్న కారు బేగంపేటలోని లైఫ్ స్టైల్ భవనం సమీపానికి చేరుకోగానే.. ఇంజిన్ నుంచి పొగలు వచ్చి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ కారును పక్కకు నిలిపివేశాడు. వెంటనే కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు బయటకు వచ్చేయడంతో ప్రమాదం తప్పింది. ప్రధాన రహదారిపై ఈ ఘటన చోటుచేసుకోవడంతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను ఆర్పివేశారు. కారును క్రేన్ సహాయంతో తొలగించారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ పాలకమండలి సభ్యులు, అధికారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.



జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజ్, మున్సిపల్ చైర్మన్ శశికళ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై యాయాతి రాజు, అదనపు ఎస్ఐ అఖిల, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, అంగన్వాడి కార్యకర్తలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక సమావేశం

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశాల మేరకు
- స్పెషల్ ఆఫీసర్ డి. ఆదిరెడ్డి అధ్యక్షత వహించనున్నారు
- ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయకుమార్



**ఎల్కతుర్తి ఏప్రిల్ 15(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర అమలుకు కీలకమైన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" మండల స్థాయి సమావేశం రేపు (గురువారం) జరగనుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 16, 2026న ఉదయం 10.00 గంటలకు ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎన్. విజయకుమార్ తెలిపారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ డి. ఆదిరెడ్డి అధ్యక్షత వహించనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల గౌరవ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు తప్పనిసరిగా సమయానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితి, లబ్ధిదారులకు చేరుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా రైతులకు ఆర్థిక భరోసా కల్పించే రైతు భరోసా, గృహరహితులకు ఆశ్రయం కల్పించే ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే మహాలక్ష్మి, గృహాలకు విద్యుత్ సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన గృహజ్యోతి, సన్న రకం వరి పండించే రైతులకు బోనస్ వంటి అంశాలు చర్చకు రానున్నాయి. అలాగే సామాజిక భద్రతకు సంబంధించిన చేయూత పింఛన్లు, పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు తోడ్పడే కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్, మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కీలకమైన మహిళ శక్తి -- బ్యాంక్ లింకేజ్, స్వయం ఉపాధి అవకాశాలకు దోహదపడే వడ్డీ లేని రుణాలు, పేదలకు పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. ఇకపోతే, రాబోయే కొత్త పథకాలపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. విద్యార్థుల పోషకాహారానికి సంబంధించిన అల్పాహార పథకం, కుటుంబ భద్రత కోసం కుటుంబ జీవ భీమా, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, వికలాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా వాహనాల పంపిణీ, వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధికి పంటల మార్పిడి -- సేంద్రియ వ్యవసాయం వంటి ప్రతిపాదిత కార్యక్రమాలపై అధికారుల అభిప్రాయాలు సేకరించనున్నారు. ఈ సమావేశం ద్వారా గ్రామ స్థాయిలో అమలు అవుతున్న పథకాల పురోగతిని అంచనా వేసి, లోపాలను గుర్తించి, సమర్థవంతమైన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. మండల అభివృద్ధి దిశగా కీలకమైన ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమయపాలనతో హాజరై చర్చల్లో చురుకుగా పాల్గొనాలని ఎంపీడీవో ఎన్. విజయకుమార్ పిలుపునిచ్చారు.

## రోడ్ల పైన చెత్తని తొలగించే కార్యక్రమంలో అధికారు, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్, పీజేఆర్ నగర్ మరియు గురుగోవింద్ సింగ్ నగర్ కాలనీలలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త మరియు మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జి.ఎచ్.ఎం.సి అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ లోని పాత వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్త మరియు మట్టిని తొలగించడం



జరుగుతుందని మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాదయాత్ర సమయంలో చెప్పినట్లు ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్తను తొలగించడం జరుగుతుందని అన్నారు. దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్తను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండుగౌడ్, మల్లేష్, ఖలీమ్, నాగరాజు, సాయి, నరేష్, అక్బర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్ మరియు వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవీడు క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా వాలీబాల్ టోర్నమెంట్

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జానసముద్రం న్యూస్, ఏప్రిల్ 15,పెద్దవీడు, షాబాద్ మండలం.**

ముత్తయ్య జ్ఞాపకార్థంగా వాలి బాల్ టోర్నమెంట్ నిర్వహించిన బొప్పి మహేందర్.

మొదటి బహుమతి 5000. గాను రెండవ బహుమతి 3000 గాను ప్రకటించడం జరిగింది.

పెద్దవీడు గ్రామపంచాయతీ లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని నిరూపిస్తూ, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పెద్దవీడు గ్రామపంచాయతీ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు.

ఈ టోర్నమెంట్ కు చక్కటి దేవేందర్ రెడ్డి, టాస్క్ వేసి




రెండు జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆట ప్రారంభించారు.

రాత్రి వేళల్లో కూడా క్రీడలు ఆడుకునేలా ఏర్పాటు చేసిన లైట్ల వెలుతురులో యువకులు అత్యంత ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. మైదానంలో క్రీడాకారులు తమ సర్వీస్‌లు, స్మాష్‌లతో ప్రేక్షకులను అలరించారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యువత క్రీడలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్రీడా ప్రాంగణం ఇప్పుడు స్థానిక యువతకు ఒక చక్కని వేదికగా మారింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ టోర్నమెంట్‌ను చుసేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, క్రీడాభిమానులు తరలివచ్చారు

# డా.వేల్పుల శంకర్ కు దళిత రత్న అవార్డు

- రవీంద్ర భారతిలో అందజేత

**జనసముద్రం న్యూస్, కోహెడ ఏప్రిల్ 15: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన చెందిన డా .వేల్పుల శంకర్ సామాజిక కార్యకర్త గా దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ మేరకు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం రోజు జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వేల్పుల శంకర్ కు అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా దళిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హక్కుల కోసం, అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారు. ఆయన సేవలను, కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుతో సత్కరించింది. అవార్డును డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు హైదరాబాద్ రవీంద్ర భారతిలో వేల్పుల శంకర్ కు అందించారు. అవార్డు శంకర్ పోరాటానికి ఒక గుర్తింపు



అని పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు అందుకు ఇవ్వడం పట్ల గ్రామస్తులు పలువురు అభినందిస్తున్నారు. అవార్డు అందచేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జున్ను కనకరాజు తెలంగాణ మాదిగ పోరాట సమితి ఎలక్ట్రానిక్ కన్వీనర్ ఇటుక గోపి కంటోన్మెంట్ సీనియర్ దళిత నాయకులు పొన్నాల బాబు వేల్పుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే భూ భారతి,దరఖాస్తులన్నీ పెండింగే





- -సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క రైతు దరఖాస్తు పరిష్కారం కాలే
- -ఆర్డీవో ఆఫీసులో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు
- -తిరిగి మళ్లీ మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపినట్లు వెల్లడి.
- -భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.
- -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి డిమాండ్

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15: డిండి :-**

గ్రామాలలో అంగు ఆర్భాటాలతో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం, సంవత్సరం కావస్తున్న ఇంతవరకు గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్నటువంటి రైతులకు ఏ ఒక్కరి దరఖాస్తులు కూడా పరిష్కారం కాలేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని రామంతపూర్ గ్రామంలో నిర్వహించినటువంటి ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో విరాళాల సేకరణలో పాల్గొనీ 1925 నుండి ఇప్పటి వరకు ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాలను త్యాగం చేశారని,10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదనీ.రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఒక యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించినప్పటికీ ఆ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క రైతుకు కూడా ఇప్పటి వరకు పరిష్కారం దక్కలేదని,అడిగితే వాటి గురించి మర్చిపోమని అధికారులు చెప్పడం ఎందుకు అంటే ఆర్డిఓ ఆఫీస్ లో పెండింగ్ లో ఉన్నాయి వాటి గురించి మర్చిపోవాలంటు పరిష్కారం కావాలంటే మీ సేవలో దరఖాస్తు చేసుకోమని అధికారులే చెప్పడం చాలా విడ్డూరమని పెట్టిన దరఖాస్తులు మరి ఏమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన అధికారులను ప్రశ్నిస్తున్నా మరి ఆర్డీవో ఆఫీస్ లో రైతులు పెట్టుకున్న దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కావట్లేదు ఆర్డీవో వెంటనే స్పందించాలని డిండి మండల భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.గ్రామ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు పరిష్కారం చూపాలని లేదంటే త్వరలో మండలంలోని రైతులతో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని గ్రామ రెవెన్యూ సదస్సులో పెట్టుకున్న ప్రతి రైతు దరఖాస్తులకు పరిష్కారం దొరికే వరకు పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్,సిపిఐ మండలం కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు సోమిడి శ్రీనయ్య,గ్రామ సర్పంచ్ పెంటమళ్ళ రాములమ్మ,ఉప్ప సర్పంచ్ నక్క రమేష్,గ్రామశాఖ కార్యదర్శి సోమిడిశివ,కాశీం,దేవేందర్,వెంకటయ్య,సోమిడి లక్ష్మమ్మ,తుమ్మల అలివేలు,పెంటమళ్ళ వెంకటేష్, పెంటమళ్ళ లలిత తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలోనీ ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బూర్గంపాడు మండలం సారపాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి, ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్న విషయాలను వివరంగా సమీక్షించారు. పనులు ఆలస్యం అవుతున్న చోట తక్షణ చర్యలు తీసుకుని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, ఇతర శాఖల అధికారులు, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం చొరవతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం.

- నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం .

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామంలో సుమారు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబోయే నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ భవనం కీలక కేంద్రంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థులకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఆధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలదాతలుగా చెన్నం సత్యనారాయణ , ప్రసాద్ రావు సేవలు అందించారు. వారికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ముత్యాలరావు, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్ , ఎంఆర్వో సూర్య ప్రకాష్ , మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామ యోజన ద్వారా గ్రామాలలో సమగ్ర అభివృద్ధి, వసతుల కల్పనకు చర్యలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిలిపురం మధుకర్ ఏప్రిల్ 15, 2026:**





ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా గ్రామాలలో సమగ్ర అభివృద్ధి, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో కలిసి ఎంపిక చేయబడిన 7 గ్రామాల సర్పంచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన (పి.ఎం.-అజయ్) క్రింద అమలు చేయబడుతున్న ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పి.ఎం.ఎ.జి.వై.) ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎంపిక చేసిన గ్రామాలను "ఆదర్శ గ్రామాలు"గా అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ మండలంలోని సుందరశాల, దండేపల్లి మండలంలోని ధర్మారావుపేట, హాజీపూర్ మండలంలోని హాజీపూర్, జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రొమ్మిపూర్, కన్నెపల్లి మండలంలోని సాలిగాం, తాండూర్ మండలంలోని చౌటుపల్లి, వేమనపల్లి మండలంలోని బయ్యారం గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆదర్శ గ్రామంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు, సేవలు అందుబాటులో ఉండి, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, ప్రతి వ్యక్తి తన సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే వాతావరణం కలిగిన గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. అనుసూచిత జాతుల పేదరికాన్ని తగ్గించడం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం, ఆదాయ వృద్ధికి దోహదపడే కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎస్.సి. ప్రాధాన్య గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, సామాజిక-ఆర్థిక సూచికలను అభివృద్ధి చేయడం, విద్యలో ప్రవేశాలను పెంచడం, విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 100 శాతం నిధులతో పథకం అమలు చేయడం జరుగుతుందని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు నిధులను కేటాయించవచ్చని తెలిపారు. మొత్తం నిధులలో కొంత శాతం పరిపాలనా వ్యయాలు, శిక్షణ, సామాజిక ఆడిట్, అవగాహన కార్యక్రమాలు, మూల్యాంకనం వంటి కార్యకలాపాలకు వినియోగించబడుతుందని తెలిపారు. ఆదర్శ గ్రామ అభివృద్ధి కోసం రూపొందించే కార్యాచరణ ప్రణాళికలో గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు నుండి గ్రామ అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయడం వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఈ ప్రణాళికలో గ్రామ సభ ఆమోదంతో అభివృద్ధి పనులు చేపట్టడం, లోటుపాట్లను గుర్తించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం, నిధుల వినియోగం, పూర్తి చేయాల్సిన పనుల సంఖ్య, తదితర అంశాలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో ఈ పథకం కొనసాగుతుందని, పరిష్కరించలేని మౌలిక అవసరాలను 'గ్యాప్ ఫిల్లింగ్' నిధుల ద్వారా తీర్చడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక చేయబడే గ్రామాలు సాధారణంగా 40 శాతం కంటే ఎక్కువ షెడ్యూల్డ్ కులముల జనాభా కలిగి ఉండాలని, కనీసం 500 జనాభా ఉండాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవసరాల అంచనా, గృహ సర్వేలు, మౌలిక సదుపాయాల లోటుపాట్ల గుర్తింపు, కుటుంబ స్థాయి అవసరాల విశ్లేషణ ప్రక్రియల ద్వారా ప్రణాళిక రూపొందించబడుతుందని, ప్రక్రియ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రణాళిక గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత జిల్లా స్థాయి కమిటీకి పంపించి ఆమోదం పొందుతుందని తెలిపారు. పథకం అమలులో భాగంగా గ్రామ స్థాయి సమన్వయ కమిటీలు, జిల్లా స్థాయి ప్రాజెక్ట్ అప్రైజల్ కమిటీలు, రాష్ట్ర స్థాయి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామస్థాయి కమిటీ, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ పనిచేస్తూ పథకం అమలు, పర్యవేక్షణ, సమన్వయం వంటి బాధ్యతలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా గ్రామాలలో సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సామాజిక సమానత్వం, జీవన ప్రమాణాల పెరుగుదల సాధించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, ఎంపిక చేయబడిన 7 గ్రామాల సర్పంచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్:15 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్**



ప్రత్యేక దృష్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు సుజాతానగర్ మండలం మద్రితండా గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు ఈ క్రమంలో మూడ్ మౌనిక హాథిరాం భూక్య అమల భూక్య సునీత భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు ప్రభుత్వం అందిస్తున్న రూ5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు ఇళ్ల విస్తీర్ణం నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ అన్ని నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ ఎంపీడీవో భారతి గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్ పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం,

**•తెలంగాణ యువతకు (ఏ. టి. సి.) శిక్షణ కేంద్రాల ద్వారా నైపుణ్య శిక్షణ,**

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 15, 2026: మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మారుతి ప్రసాద్, మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి మందమర్రి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు అంతరాయం లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టాంకామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, జర్మనీలో ప్రతి సంవత్సరం 5 లక్షల ఉద్యోగుల అవసరం ఉందని, ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రాల (ఎ.టి.సి.)ద్వారా 25 వేల మంది యువతకు వివిధ కోర్సులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని తెలిపారు. టామ్ కామ్ ద్వారా 4 నెలల్లో జర్మన్ భాష నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఉపాధి కొరకు ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని, విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలున్నాయని, టాంకాం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిందని, టామ్ కామ్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి మందమర్రిలోని ఎ.టి.సి. సెంటర్ను సందర్శించారు. ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థలను మరింత అభివృద్ధి చేస్తూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వివిధ వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి స్వయం ఉపాధి దిశగా నిరుద్యోగ యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

**•సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 15(జనసముద్రం)**



కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందేందుకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు.హైదరాబాద్ కేంద్రంగా స్టూడియోలు నిర్వహిస్తూ స్థానికంగా, జిల్లాల్లో ప్రసారాలు అందిస్తున్న చానళ్లు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు పొందేందుకు అర్హత కలిగి ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన చానళ్లు ఆయా జిల్లాల్లో అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చనితెలిపారు.దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ లోపు సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.దరఖాస్తులో ఛానల్ పేరు, స్టూడియో చిరునామా వివరాలతో పాటు ఎమ్ఐబీ సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎంఎస్ఓలతో కుదుర్చుకున్న ఛానల్ ప్లేస్మెంట్ ఒప్పందాల ప్రతులను జతచేయాలని స్పష్టం చేశారు.అర్హత గల చానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని కమిషనర్ వివరించారు.

# ఎల్కతుర్తిలో హైవే పనులకు బ్రేక్ --సూరారం స్టేజ్ వద్ద ఇళ్ల తొలగింపులో జాప్యం

**•ఇళ్లు ఖాళీ చేయకపోతే ఇబ్బందులు - ఎమ్మార్వో హెచ్చరిక**

**•హైవే విస్తరణకు సహకరించాలి - గ్రామస్తులకు పోలీసుల విజ్ఞప్తి**

**•చట్టపరమైన చర్యలకు సూచనలు -- గ్రామస్తులకు పోలీసుల అవగాహన**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 15 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నేషనల్ హైవే సమీపంలో ఉన్న సూరారం స్టేజ్ వద్ద హైవే విస్తరణ పనులకు సంబంధించిన సమస్యలు వెలుగులోకి వచ్చాయి.సూరారం గ్రామానికి చెందిన కొంతమంది నివాసితులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు కోల్పోయినందుకు పరిహారం అందుకున్నప్పటికీ, వ్యక్తిగత తగాదాల కారణంగా ఇళ్లు ఖాళీ చేయడంలో ఆలస్యం చేస్తున్నట్లు తెలిసింది.హైవే విస్తరణకు అవసరమైన భూమిని ప్రభుత్వం ఇప్పటికే స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం పూర్తి పరిహారం చెల్లించినట్లు అధికారులు తెలిపారు.అయినప్పటికీ ఇంకా 6 ఇళ్లు తొలగించకుండా ఉండటంతో రహదారి పనులకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.బుధవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఎల్కతుర్తి పోలీసులు, సంబంధిత హైవే అధికారులు డి బి ఎల్ ఎన్‌హెచ్-563) మరియు ఇంజినీర్లు సూరారం స్టేజ్ వద్దకు చేరుకుని స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి ఎమ్మార్వో మాట్లాడుతూ, "ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇప్పటికే పూర్తి పరిహారం చెల్లించాం.అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొంతమంది ఇళ్లను కూల్చివేశాం. మిగతా ఇండ్లను త్వరగా ఖాళీ చేసి హైవే పనులకు సహకరించాలి.లేకపోతే ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి" అని తెలిపారు.హైవే నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత ఇళ్లను వెంటనే తొలగించి స్థలాన్ని కాంట్రాక్టర్‌కు అప్పగించాలని అధికారులు సూచించారు.ఈ విషయంపై ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై దివ్య, ఏఎస్సై శంకర్ గ్రామస్తులకు చట్టపరమైన సూచనలు అందిస్తూ శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 15, 2026:**




వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, గుడిపేట పోలీస్ బెటాలియన్ అడ్మిన్ వెంకటరాములు, జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బ్రీత్ ఎనలైజర్స్, స్పీడ్ గన్స్ అవసరం మేరకు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్యం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్. ఆధ్వర్యంలో. వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది కామినేని హాస్పిటల్ వారి సహకారంతో బుధవారం. మన గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది కావున గ్రామ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరు . కామినేని హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదములు
తెలియజేసిన గ్రామ సర్పంచ్ .ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్.అనిత. విజయ్ గ్రామ సెక్రెటరీ. వజీద్‌కొండమోని రాజశేఖర్. దుబ్బ మల్లేష్. .జోల మంజుల. కోల శ్రీను. ఆసియాబేగం. ఎంగి వెంకటమ్మ. రాజు మొకురాల అశోక్ గౌడ్. . డాక్టర్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలపై కఠిన చర్యలు -- ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

**మల్కాజిగిరి, ఏప్రిల్ 15: జనసముద్రం న్యూస్**

మల్కాజిగిరి నగరపాలక సంస్థ ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే వాటిపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే భవనాలను సీజ్ చేయనున్నట్లు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు.

99 రోజుల కార్యాచరణ -- ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తిరుమల నగర్, కృష్ణా నగర్, నాచారం, రాఘవేంద్ర నగర్, కార్తికేయ నగర్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు.

తిరుమల నగర్‌లో వాణిజ్య సముదాయాల్లో ట్రేడ్ లైసెన్సులను పరిశీలించిన కమిషనర్, సరిగా నిర్వహించని ప్లాంటర్ బాక్స్‌లను తొలగించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న భవనాలకు నిర్ణీత సెట్‌బ్యాక్‌లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



కృష్ణా నగర్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమైన ఆయన, ఆర్థిక సహాయం మరియు రుణ సౌకర్యాలపై అవగాహన కల్పించారు. మహిళల ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అందించారు.

నాచారం ఎలిఫెంట్ సర్కిల్‌లోని ఒక వాణిజ్య భవనంపై పట్టణ ప్రణాళిక శాఖ చేపట్టిన చర్యలను సమీక్షించారు. సెల్లార్ జీ ం 3 అంతస్తులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ అదనంగా రెండు అంతస్తులు నిర్మించడంతో పాటు రహదారి ఆక్రమణ జరగడంతో ఆ భవనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

అలాగే నాచారం పోలీస్ స్టేషన్ ఎదురుగా రాఘవేంద్ర నగర్‌లోని మరో వాణిజ్య భవనం కూడా తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా సీజ్ చేయబడినట్లు వెల్లడించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేయడంతో పాటు సుమారు రూ.14 లక్షల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుండా ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కార్తికేయ నగర్‌లో నాళా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కమిషనర్, పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, నీటి ప్రవాహం సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

## పాఠశాల దశనుండే విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి,

- ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలి,
- “అరైవ్ ఢ అలైవ్” కార్యక్రమంతో విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం,
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 15.2026:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో,జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్,ఎస్ఐ జి. రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన“అరైవ్ ఢ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జోన్ డీసీపీ ఏ.భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చూపుతున్న క్రమశిక్షణను





అభినందించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలను నేర్చుకుని పాటించడం చాలా ముఖ్యమని తెలిపారు.విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు.ఈ నియమాలను కేవలం మనమే పాటించడం కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు కూడా వివరించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను వివరించి,ప్రతి ఒక్కరూ నియమాలను గౌరవించి పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా వ్యక్తిగతంగా, కుటుంబ స్థాయిలోనే కాకుండా సమాజం మరియు రాష్ట్రానికి కూడా మేలు జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలపై చిత్రాలు వేశారు.సీపీ, డీసీపీలు వాటిని పరిశీలించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు పోస్టుకార్డు ద్వారా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సీట్ బెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, రహదారి క్రమశిక్షణతో ప్రవర్తించాలని తెలియజేస్తూ లేఖలు రాశారు.అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత నియమాలను పాటిస్తామని, కుటుంబ సభ్యులతో కూడా పాటించేలా చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు, జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, చెన్నూర్ సిఐ బన్సీ లాల్, కోటపల్లి సిఐ ఎల్. కృష్ణ, పాల్గొన్నారు

## దివ్య క్షేత్రంభద్రాచలం మాడవీధులకు శ్రీరామ మాడ వీధులు గా నామకరణం చేయండి.

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రామభక్తుల విజ్ఞప్తి.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి, మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి. శ్రీనివాస రెడ్డి గారికి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి భద్రాచలం పట్టణ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తూ, మాడవీధులను శ్రీరామ మాడవీధులుగా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు . భక్త రామదాసు గారిని గోల్కొండ బంధికానా నుండి విడిపించుటకు సాక్షాత్తు రామలక్ష్మణులు, రామోజీ, లక్ష్మో జీ పేర్లతో నైజాం నవాబు తానీషా కు చెల్లించిన సువర్ణ మాడలను నైజాం (తెలంగాణ) వాడుక భాషలో శ్రీరామ మాడలుగా ఆనాడే అభివర్ణించారని, ఈనాటికి భద్రాద్రి వచ్చిన భక్తులు శ్రీరామ మాడలను దర్శించుకుంటారని, భక్త రామదాసు గారికాలం నాటి శ్రీరామ మాడల పేర్లు సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు గుర్తుం డి పోయే విధంగా భద్రాచలం మాడవీధులకు శ్రీరామ మాడవీధులుగా నామకరణం చేయాలని



శ్రీరామ భక్తులు ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి త్రయం (త్రిమూర్తులు) శ్రీరామ మాడవీధుల పేరుతో విస్తరణ చేసి శ్రీరామ కార్యంలో పాల్గొనాలని రామ భక్తులు కోరుతున్నారు.

## రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చు....





- కలెక్టర్ ప్రతిమాసింగ్.....
- ప్రజల ప్రాణల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం.....
- ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి......

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15( జన సముద్రం న్యూస్):-**

మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరయ్- ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలనీ,తూప్రాన్ కాలకాల్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఘనంగా చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పక తీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజాగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పినపాక మండలంలో మద్యం సిండికేట్ రాజ్యం...

- “ఎమ్మార్పీ పేరుతో దోపిడీ -- బెల్ట్ షాపులతో గ్రామాల నాశనం”

పినపాక మండలం:

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక మండలంలో మద్యం సిండికేట్ దందా రోజు రోజుకు రెచ్చిపోతూ ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తోంది. లైసెన్స్ ఉన్న వైన్ షాపు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ఎమ్మార్పీకి మించి భారీగా వసూళ్లు చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఒక్కో కోటర్‌పై 20 నుంచి 30 వరకు, ఒక్కో బీర్‌పై 80 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపుల్లో కావాల్సిన బ్రాండ్లు అందుబాటులో లేకపోవడం వెనుక సిండికేట్ మాయ ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మార్పీ ధరల పట్టికలు కనిపించకపోవడం, లూస్‌గా మద్యం అమ్ముతున్నారనే ఆరోపణలు పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయి.

### బెల్ట్ షాపుల బీభత్సం -- గ్రామాల్లో కలుషిత వాతావరణం:

పినపాక మండలం వ్యాప్తంగా అనాధికార బెల్ట్ షాపులు విచ్చలవిడిగా తెరుచుకోవడంతో గ్రామీణ వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. యువతతో పాటు చిన్న పిల్లలు కూడా మద్యానికి బానిసలవుతున్న పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 18 సంవత్సరాలు కూడా నిండని బాలురకు మద్యం సులభంగా అందుబాటులోకి రావడం వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది.



### కుటుంబాల్లో కలహాలు -- మహిళల ఆవేదన:

బెల్ట్ షాపుల కారణంగా గ్రామాల్లో గొడవలు, అల్లర్లు పెరిగిపోతున్నాయి. మద్యం సేవనం అధికమవడంతో కుటుంబాల్లో కలహాలు రేగి మహిళల జీవితం నరకంగా మారుతోందని స్థానిక మహిళలు కన్నీరు మున్నీరవుతున్నారు. అనారోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎక్సైజ్ శాఖపై తీవ్ర విమర్శలు:

అన్ని అవకతవకలు తెలిసినా ఎక్సైజ్ శాఖ అధికారులు “లంచాల మత్తులో” నిద్రపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిండికేట్ మాఫియాకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఏదైనా ప్రశ్నిస్తే సిండికేట్ వ్యాపారులు బెదిరింపులకు దిగుతున్నారని బాధితులు చెబుతున్నారు.

### పోలీసులకు తలనొప్పిగా మారిన



### పరిస్థితి:

అక్రమ బెల్ట్ షాపులు పెరగడంతో శాంతిభద్రతల సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. గ్రామాల్లో తరచూ గొడవలు, అల్లర్లు చోటుచేసుకోవడంతో పోలీసులకు ఇది పెద్ద సవాలుగా మారింది.

### ప్రజల డిమాండ్లు -- ఉక్కు పాదం మోపాలి.

స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నేతలు పలు డిమాండ్లు వ్యక్తం చేస్తున్నారు:

అక్రమ బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలి

సిండికేట్ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం విక్రయం జరగాలి

అన్ని బ్రాండ్లు లైసెన్స్ ఉన్న వైన్ షాపుల్లో అందుబాటులో ఉంచాలి.చిన్నపిల్లలకు మద్యం అమ్మకాలపై కఠిన నియంత్రణలు అమలు చేయాలి.

తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

పినపాక మండలంలో కొనసాగుతున్న ఈ మద్యం సిండికేట్ దందాపై జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ వెంటనే దృష్టిసారించి ఉక్కుపాదం మోపాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సాంగ్ సైదమ్మ, వేముల శిరీష, ముమ్మడి స్వరూప తమ కొత్త ఇళ్లలో గృహప్రవేశం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ముత్యాలరావు , హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్ , ఎంఆర్వో సూర్య ప్రకాష్ , మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను నిర్మూలించాలి: టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాలరవి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజూర్‌నగర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ, భారతదేశంలో కొనసాగుతున్న కులవ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరారు.ప్రపంచంలో సుమారు 176 దేశాలు ఉన్నప్పటికీ, భారతదేశంలో ఉన్నంత విస్తృతమైన కుల వ్యవస్థ ఇతర దేశాల్లో లేదని ఆయన పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని గుర్తుచేశారు.

ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలలో కులవ్యవస్థ నిర్మూలనపై విస్తృత చర్చ జరుగుతోందని తెలిపారు. క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ప్రభుత్వ సౌకర్యాలు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా



చర్చనీయాంశమైందన్నారు.

మూడువేల సంవత్సరాల చరిత్ర కలిగిన కుల వ్యవస్థ ఇప్పటికీ కొనసాగడానికి వివాహ వ్యవస్థ ప్రధాన కారణమని సామాజిక శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. కులాంతర వివాహాలు కుల వ్యవస్థను బలహీనపరుస్తాయని పేర్కొన్నారు.

2002లో సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన తీర్పులో కులాంతర వివాహం తప్పు కాదని స్పష్టం చేసినప్పటికీ, సమాజంలో ఇంకా ఇలాంటి వివాహాలపై వ్యతిరేకత కొనసాగుతోందన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై వివక్ష, బహిష్కరణ, దాడులు జరుగుతున్నాయని, కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో పోలీసు, న్యాయ వ్యవస్థలు విశాల దృక్పథంతో వ్యవహరించి కులాంతర వివాహాలు చేసుకున్న వారికి న్యాయం చేయాలని కోరారు. కుల వ్యవస్థ నిర్మూలనలో సుప్రీంకోర్టు కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.

## సిద్దిపేట అదనపు కలెక్టర్ గా లక్ష్మి కిరణ్

**జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 15: ( కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా శ్రీమతి లక్ష్మీ కిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నీ అదరపు కలెక్టర్ చాంబర్ లో ఈ మేరకు ఆమె పదవి బాధ్యతలను చేపట్టారు. అనంతరం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి నీ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ తో పాటు భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ గూర్చి చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది తోపాటు పలువురు ఆమెను కలిసి అభినందించారు.



# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు......

**- వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్..**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 15( జన సముద్రం న్యూస్):-**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా

ఈ నెల 21న మండల కేంద్రాలు,04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ . అధికారులను ఆదేశించారు.

బుదవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు.

సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు





ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టాలన్నారు.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యకు నిర్మూలనకు కృషి చేయాలని, నీటి ఎద్దడి ముందుగా గుర్తించిన పక్షంలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనివేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, డీఎఫ్ఓ జో.జి , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిపిఓ యాదయ్య, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు కూడా హెల్మెట్ అవసరం “ --- ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15**

మహబూబాబాద్ పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఆర్రైవ్ అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు రోడ్డు భద్రత పై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో తమ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్లే తల్లిదండ్రులు, వారి పిల్లలు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలలో చైతన్యం కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్,ఐపీఎస్ మాట్లాడుతూ, పిల్లల భద్రత ప్రతి తల్లిదండ్రి యొక్క ప్రథమ బాధ్యత అని తెలిపారు. చిన్న దూరం ప్రయాణం అయినా, “ఇప్పుడు అవసరం లేదు” అనే నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో చెప్పలేమని, హెల్మెట్ ఒక్కటే ప్రాణాలను రక్షించే ప్రధాన భద్రతా సాధనం అని పేర్కొన్నారు.

పిల్లలను ముందుగా కూర్చోబెట్టి లేదా వెనుక కూర్చోబెట్టి ప్రయాణించే సమయంలో వారికి సరిపోయే సైజ్ హెల్మెట్



తప్పనిసరిగా పెట్టాలని సూచించారు. హెల్మెట్ సరైన విధంగా బిగించి పెట్టకపోతే ఉపయోగం ఉండదని, కాబట్టి సరిగ్గా ధరించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు.

అలాగే, ఒక్క కుటుంబం మాత్రమే కాకుండా సమాజం మొత్తం ఈ నియమాన్ని పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలు తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించమని గుర్తు చేయడం ద్వారా మంచి మార్పు తీసుకురాగలరని, రోడ్డు భద్రత కుటుంబ స్థాయి నుంచే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

వేగ పరిమితులు పాటించడం, ట్రిపుల్ రైడింగ్ నివారించడం, ట్రాఫిక్ నియమాలను గౌరవించడం వంటి అంశాలు కూడా రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలకమని వివరించారు.

ప్రతి తల్లిదండ్రి తమకు మాత్రమే కాకుండా తమ పిల్లలకు కూడా హెల్మెట్ పెట్టి ప్రయాణించడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా నిలవాలని, ఇతరులకు ఆదర్శంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని గుర్తుంచుకుని, హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

# ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ బైపీసీలో 440 మార్కులకు 437 మార్కులు సాధించి విద్యార్థికి ఘనంగా సన్మానం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15**





మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన. కీర్తిశేషులు చిట్యాల వెంకటేశ్వర్లు) పావని కూతురు. మన పద్మశాలి ముద్దుబిడ్డ. చిట్యాల చందన ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ బైపీసీలో 440 మార్కులకు 437 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించిన సందర్భంగా.

కేసముద్రం మండల పెనుగొండ గ్రామ పద్మశాలి సంఘం. అధ్యక్షులు కాముని నర్సయ్య అధ్యక్షతన కుమారి చందనను ఘనంగా సన్మానించనైనది ఇట్టి కార్యక్రమానికి కేసముద్రం మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి హాజరై కుమారి చందనను అభినందించి ఘనంగా సన్మానించడమైనది. ఇట్టి కార్యక్రమానికి సంఘం ప్రధాన కార్యదర్శి తాటి కైలాసం సంఘం కోశాధికారి కటకం భిక్షం మరియు కుల బాంధవులు తాటి కుమారస్వామి ఘనపురపు వేణు పాము ఉపేందర్ కొండబత్తుల నరేష్ తాటి వీరన్న కాముని నరేష్ బేతు ఉపేందర్ కోట శ్రీను మరియు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారి చందనను ఘనంగా సన్మానించనైనది. పెనుగొండ గ్రామ పద్మశాలి సంఘ తదితరులు పాల్గొన్నారు

# మైనర్లు వాహనాలు నడపొద్దు

**--విద్యార్థి దశలోనే రోడ్డు భద్రత పై అవగాహన**

**----సీఐ శ్రీనివాస్**

**జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 15: ( కోహెడ ప్రసాదరావు)**



మైనర్లు వాహనాలు నడపవద్దని విద్యార్థి దశ నుండే పిల్లలు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కలిగే ఉండటం అవసరమని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు.సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా కోహెడ లో రహదారి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎరైవ్... అలీవ్.. రోడ్ సేఫ్టీ లో భాగంగా ఈరోజు స్థానిక శ్రీ అధర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగించడం జరిగినది.

ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియపరిచారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం మైనర్ లు బండి నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పిల్లలు తమ తల్లిదండ్రులకు లేఖ గురించి వివరిస్తూ “నాన్న నాకు దయచేసి హెల్మెట్ కొనివ్వండి, అమ్మకు హెల్మెట్ కొనివ్వండి” అని చెప్పాలని తెలిపారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేపించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీ అధర్శ స్కూల్, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, కమిటి మెంబర్స్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత..



**మహేశ్వరం, ఏప్రిల్ 15, జన సముద్రం న్యూస్:**

సిరిగిరి పురం గ్రామానికి చెందిన బైళ్ళ రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిరిగిరి పురం కాంటెస్టెడ్ సర్పంచ్ ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్ రామచంద్రయ్య కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. గత ఎన్నికలలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్లలు పుట్టిన, మృతి చెందిన కుటుంబాలకు 5 వేల రూపాయలను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీల మేరకే ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఆవ కొమురయ్య, మాస్ మురళి, చిట్టి గణేష్, తడకల శీను, వడ్డె శీను, తడకల నర్సింగ్ సిరిగిరి పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె మల్లేష్ పాల్గొన్నారు.

# ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో శ్రీమతి కవిత మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని ఎస్సై మోహన్ బాబు వారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 16 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**



డాక్టర్ దీ= అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా హుజూర్నగర్ మున్సిపాలిటీ లో పాస్టర్స్ ఫెలోషిప్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ జి డేవిడ్ రాజు గారు నియోజకవర్గ చైర్మన్ టీ సుధాకర్ గారు హుజూర్నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పి ఆమోస్ గారు పాస్టర్ పి మోసెస్ మీసాల సైదులు ఘనమైన నివాళు లు అర్పించానారు.ఈ ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు గారు స్థానిక ఎమ్మార్వో గౌ శ్రీమతి కవిత గారు మున్సిపాలిటీ చైర్మన్ గౌరవ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ గారు గౌ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ గారు గౌరవ ఫ్లోర్ లీడర్ సంపత్ రెడ్డి గారు గౌ రాష్ట్ర ఐయన్టియుసి కార్యదర్శి ఎరగని నాగన్న గారు సీఐ చరమంద రాజు గారు ఎస్సై మోహన్ బాబు గారు పాల్గొన్నారు.

# ఉచిత వాక్సిన్ ప్రారంభించిన చైర్మన్ పత్యనాయక్.



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 14 ఏళ్ల నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న ఆడపిల్లలు హెచ్పివి వ్యాక్సిన్ తీసుకోవాలని అమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పత్యనాయక్ చెప్పడం జరిగింది అదేవిధంగా ఆమనగల్లో ఎౣ ఎ వ్యాక్సిన్ ప్రారంభించి టీకా వేయించుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మహేష్, మాజీ ఎంపీటీసీ సరిత పంతునాయక్, ఎంపీహెచ్ ఈవో తిరుపతిరెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది స్థానిక నాయకులు ఎం డి ఖాదర్,కృష్ణ యాదవ్, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ దీ= అంబేద్కర్ గారి జయంతి సందర్బంగా ఘన నివాళులు అర్పించిన హుజూర్నగర్ మండల పాస్టర్ ఫెలోషి వర్కింగ్ ప్రెసిడెంట్. ఫాదర్ రెవ.పి. ఆమోసు

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ప్రతినిధిరిపోర్టర్ అలవాల రవి**



డాక్టర్ దీ= అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా హుజూర్నగర్ మున్సిపాలిటీ లో పాస్టర్స్ ఫెలోషిప్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ జి డేవిడ్ రాజు గారు నియోజకవర్గ చైర్మన్ టీ సుధాకర్ గారు హుజూర్నగర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పి ఆమోస్ గారు పాస్టర్ పి మోసెస్ మీసాల సైదులు ఘనమైన నివాళులు అర్పించానారు.ఈ ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు గారు స్థానిక ఎమ్మార్వో గౌ శ్రీమతి కవిత గారు మున్సిపాలిటీ చైర్మన్ గౌరవ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ గారు గౌ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ గారు గౌరవ ఫ్లోర్ లీడర్ సంపత్ రెడ్డి గారు గౌ రాష్ట్ర ఐయన్టియుసి కార్యదర్శి ఎరగని నాగన్న గారు సీఐ చరమంద రాజు గారు ఎస్సై మోహన్ బాబు గారు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,ఏప్రిల్,16,2026

## ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ మెట్‌పల్లి ఏప్రిల్ 15:**

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యూ జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రెస్ క్లబ్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, సంయుక్త కార్యదర్శి పింజరి శివకుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ ,బొల్లం రాజు, కుర్ర రాజేందర్, హైమద్, రఫీ హులా, సభ్యులు అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు జిల్లా ఐ జేయు అధ్యకుడి పరామర్శ



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ మెట్‌పల్లి ఏప్రిల్ 15:**

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ఐ జేయు అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐ జేయు జనరల్ సెక్రెటరీ సంపూర్ణ చారి, క్యాషియర్ వేణు గోపాల్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్,, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, కార్యవర్గ సభ్యులు మహేందర్, సభ్యులు గణేష్, 20 వార్డు కౌన్సిలర్ మసూల ప్రవీణ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె సంబంధిత వ్యా ధులకు మెడికవర్ హాస్పి టల్స్ హైటెక్ సిటీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక వైద్య సేవలు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి ఏప్రిల్ 15 :**

మెడికవర్ హాస్పిటల్స్ హై టెక్ సిటీ ఆధ్వర్యంలో మెట్ పల్లిలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో బుధవారం ఉద యం 10 గంటల నుండి మ ధ్యాహ్నం 4 గంటల వరకు గుండె సంబంధిత వ్యాధు లపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక హృదయ పరీక్షల శి బిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో ప్రముఖ కార్డియా లజిస్ట్ డా. నితిన్ అన్నార పు పాల్గొని ప్రజలకు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య స లహాలు అందించనున్నారు.



**శిబిరంలో అందించే సేవలు:**

- గుండె సంబంధిత సమ స్యలపై నిపుణుల వైద్య స లహాలు
- రక్తపోటు మరియు షుగర్ పరీక్షలు
- ఈసీజీ పరీక్ష
- గుండె వ్యాధుల ప్రమాద సూచనల అంచనా
- ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన

గుండె సంబంధిత సమస్య లు ఉన్నవారు లేదా గుండె ఆరోగ్యంపై ముందస్తు జాగ్ర త్తలు తీసుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నట్లు ని ర్వాహకులు సూచించారు.

## ఖుతుబోద్దీన్ పాషా,అజీమ్ కుటుంబాలకు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శ..



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15:**

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సంతాపం వ్యక్తం చేశారు.గత ఐదు రోజులు క్రితం వారి తల్లి మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని.ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని సుజిత్ రావు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,వెంకట గిరి,కల్లెడ గంగాధర్,సావుడాల సంజీవ్,బైండ్ల శ్రీకాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

## పార్టీ ని నమ్మిన వాళ్లకు ఎప్పుడు అన్యాయం జరుగదు

**జిల్లా ఇంచార్జి జనసముద్రంన్యూస్ ఏప్రిల్ తేది 15**

కొయ్యురు మండలం, కొయ్యురుగ్రామవాసి అల్లూరి జిల్లా నివాసి అయినా ఎమ్. వి. వి. ఎస్. ప్రసాద్ మరొక్కసారి రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక అయినా సందర్భంగా జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంతోషం వ్యక్తము చేస్తున్నారు. ఎమ్. వి. వి. ఎస్. మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతవలన నేను సంతోషం తెలియజేస్తున్నాను తప్పకుండా ప్రజలకు సేవా చేస్తూ పార్టీ కి మంచి పేరు ఖ్యాతిని తీసుకో రావటానికి ఎంతో కృషి చేస్తాను నాకు ఈ గొప్ప భాగ్యం పార్టీ కల్పించినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబుకి, యువ నాయకులు లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్. వి. వి. ఎస్. ప్రసాద్.



## జగనన్న జువ్వలదిన్నె ప్రోగ్రాం విజయవంతం



- వైయస్ జగన్మోహన్ రెడ్డి తో కలిసి సభలో పాల్గొన్న. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.
- భారీగా తరలివచ్చి తమ సమస్యలు జగనన్నకు తెలియజేసిన మత్స్యకారులు
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రైవేటుపరం కానివ్వం
- వైఎస్ఆర్సిపి మత్స్యకారులకు అండగా ఉంటుంది .వైఎస్ జగన్మోహన్ రెడ్డి.





**నెల్లూరు, ఏప్రిల్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నెలో జరిగినమత్స్యకార సభలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసివైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మత్స్యకారులకు చేపల వేట లో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో గత వైసీపీ ప్రభుత్వంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను తీసుకురావడం జరిగిందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

కూటమి ప్రభుత్వం జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ ను సాగర్ డిఫెన్స్ కంపెనీకి అప్పనంగా కట్టబెడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. మత్స్యకారుల ప్రయోజనాలు దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తే మత్స్యకారులకు అండగా వైఎస్ఆర్సిపిగట్టి పోరాటం సాగిస్తుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యా కుసుమం లక్కీకి శుభాశీస్సులు

- 464 మార్కులతో సూరారం విద్యార్థినికి కీర్తి పతాకం
- గ్రామానికి గర్వకారణంగా నిలిచిన హింగే లక్కీ విజయం
- సూరారం నుంచి వెలుగొందిన ప్రతిభ లక్కీకి శుభాకాంక్షల జల్లు
- ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకన్న లక్కీని అభినందించారు.



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 15,(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన విద్యార్థిని హింగే లక్కీ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది. తాజాగా విడుదలైన ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ గ్రూప్ ఫలితాల్లో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా లక్కీ సాధించిన విజయంపై గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.లక్కీ తండ్రి హింగే భాస్కర్, కుటుంబ సభ్యులు ఈ విజయంతో ఆనందానికి అవధులు లేకుండా గర్వపడుతున్నారు. చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి చూపుతూ క్రమశిక్షణతో ముందుకు సాగిన లక్కీ, గురువుల మార్గదర్శకత్వంలో తన లక్ష్యాన్ని సాధించింది. రోజుకు పద్ధతి ప్రకారం చదువుతూ, సమయపాలన పాటిస్తూ కృషి చేయడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని ఆమె పేర్కొంది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకన్న లక్కీని ప్రత్యేకంగా అభినందించారు. ఆమె ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి ఆశీర్వదించారు.భవిష్యత్తులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి ఇలాంటి ప్రతిభ వెలుగులోకి రావడం ఎంతో ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు.విద్యలో రాణిస్తూ తనతో పాటు కళాశాలకు పేరు తీసుకువచ్చిన లక్కీని గౌతమ్ కాలేజీ డైరెక్టర్ అంబీరు శ్రీకాంత్ ప్రశంసించారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న గౌతమ్ కాలేజీ యాజమాన్యాన్ని నాగూర్ల వెంకన్న అభినందిస్తూ, నాణ్యమైన విద్య అందించడం ద్వారా మరెంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

ఈ విజయంతో సూరారం గ్రామానికి చెందిన ప్రజలు,స్నేహితులు,బంధువులులక్కీకి అభినందనలు తెలియజేస్తున్నారు. మోటె చిరంజీవి, టెంకు రాల శ్రీధర్, రమేష్ తదితర ప్రముఖులు ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.లక్కీ సాధించిన ఈ ఘనత ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె విజయగాథ మరోసారి నిరూపించింది.

## విద్యార్థులకు అల్టిట్యూడ్ పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం రోడ్డు భద్రతపై ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ కీలక సూచనలు

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 15,(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పరిధిలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ పాఠశాలలో ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే భద్రతా చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై సమగ్రంగా అవగాహన కల్పించారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. “చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి” అని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థులు కేవలం తమకే కాకుండా తమ కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గుర్తు చేయాలని చెప్పారు. భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలంటే ఈ అలవాట్లు చిన్నప్పటి నుంచే అలవాటు కావాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు భద్రతా నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కూడా కల్పించారు.





ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి స్పందన తెచ్చుకుంది.ఇక ఇదే సందర్భంలో సమీప గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.


హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానాలు విధిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో భద్రతపై బాధ్యతాభావం పెంపొందుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, ఆశ బేగం, రమేష్, మమత, కావ్య, అనుష, కృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మిగనూరు పట్టణ పురపాలక కమిషనర్ ఎన్ గంగిరెడ్డి జనగణన పై అధికారులకు అవగాహన సదస్సు

**జనసముద్రం, ఎమ్మిగనూరు న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 15**

ఏప్రిల్ 16 నుండి ‘స్వయం గణన‘ సదుపాయం.. ఎమ్మిగనూరు పట్టణ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి.

జనాభా గణనలో భాగంగా ప్రజలకు తమ వివరాలను తామే నమోదు చేసుకునే ‘స్వయం గణన‘ (Self`Enumeration) సదుపాయం అందుబాటులో ఉన్నట్లు ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రజలకు స్వయం గణన అందుబాటులో ఉంటుందని, ఈ విధానం ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పక్కాగా ధృవీకరిస్తారని తెలిపారు. అలాగే ౦వ.ఖవఅంబం.ప్రశీజ.అఅ వెబ్సైటు ద్వారా కూడా ఆన్ లైన్ లో స్వయం గణన చేసుకోవచ్చన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ‘జనగణన-2027‘ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు గృహ గణన నిర్వహించి, ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. రెండో దశలో జనాభా గణన చేపట్టడం జరుగుతుందని, దేశంలోనే తొలిసారిగా ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారన్నారు. మొదటి దశకు సంబంధించి పురపాలక సంఘం పరిధిలో అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ నెల 15 నుండి రెండు దశలుగా శిక్షణ జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ఎన్యూమరేషన్ బ్లాకులకు అనుగుణంగా సిబ్బందిని నియమించామని తెలిపారు. శిక్షణలో ఫీల్డ్ లెవల్ డేటా సేకరణ, మొబైల్ యాప్ వినియోగం, పరిధుల గుర్తింపు మరియు డేటా భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే జన గణనపై ప్రజలకు అవగాహన కల్గించేందుకు వార్డ్ సచివాలయాల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ జన గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని, ముఖ్యంగా స్వయం గణన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.


జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# కడ్తాల్ తహసీల్దార్ కార్యాలయం లో ఆర్టీఐ బోర్డు తీరు..?

- పౌర సమాచార అధికారి ఎవరు..?
- సహాయ పౌర సమాచార అధికారి ఎవరు..?
- క్రీస్తు పూర్వం... క్రీస్తు శకం అనేలా ఆర్టీఐ బోర్డు తీరు ...
- వజ్రాయుధం లాంటి చట్టానికి తూట్లు
- సమాచార హక్కు చట్టం బోర్డు పెట్టరు
- దరఖాస్తు పెట్టిన సమాచారం ఇవ్వరు






**కడ్తాల్ న్యూస్ ఏప్రిల్ 15 (జనసముద్రం) రంగారెడ్డి జిల్లా**

సామాన్యునికి వజ్రయుధమైన సమాచార హక్కు చట్టానికి తహసీల్దార్ కార్యాలయం తూట్లు పొడుస్తుంది.

ఆర్టీఐ 2005 ప్రకారం సామాన్యులు చట్టానికి లోబడి ఏ సమాచారాన్ని అయినా పొందే అవకాశం కల్పించింది.

ఈ చట్టం లో భాగంగానే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చట్టం బోర్డు వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

ఈ నిబంధనల్ని అధికారులు ఉల్లంగిస్తున్నారు.

ముఖ్యంగా నిత్యం ప్రజలతో మమేకం అయ్యే తహసీల్దార్ కార్యాలయం లో బోర్డులు ఏర్పాటు చేయడం లో నిర్లక్షం వహిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో అవగాహన కల్పించే బోర్డు ఏర్పాటు చేయాలనీ చట్టం సూచిస్తుంది. చట్టం లోని సెక్షన్ 4(1)బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం దాని కార్యకలపల గురించి తెలీపే సమాచారన్ని ప్రజల అవగాహనా కోసం ప్రదర్శించాలి.

న్యాయవాది కందికంటి దేవేందర్ గౌడ్ పలు మార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.

# కృష్ణపట్నం పోర్ట్ పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష సమావేశం.





**నెల్లూరు, ఏప్రిల్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

బుధవారం నెల్లూరు జిల్లా అదాని కృష్ణపట్నం పోర్ట్ కు విచ్చేసిన పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికు ఘన స్వాగతం పలికిన పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్, పోర్ట్ ప్రతినిధులు

అనంతరం పోర్టు పనితీరుపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు.

ఈ సమావేశంలో పోర్టులో మౌలిక సదుపాయాలు కల్పన, ఎగుమతులు దిగుమతులు, వివిధ అంశాలపైన చర్చించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిది.**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నెల్లూరు రూరల్ కు చెందిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని నియమించారు.

ఈ మేరకు కాసేపటి క్రితం తెలుగుదేశం పార్టీ అధికారికంగా ఓ ప్రకటన జారీచేసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పోటీ చేయడం ఖాయంగా ఉన్న నేపథ్యంలో ఆయనను రాష్ట్ర కమిటీ లోకి తీసుకుని వచ్చారు. రాష్ట్ర నాయకత్వం ప్రకటనతో నెల్లూరు రూరల్ క్యాడర్ లో కొత్త జోష్ నెలకొంది.

# టిడిపి జోనల్ కోఆర్డినేటర్గా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 15 ద్వారకాతిరుమల.**


తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీల నియామకాల్లో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు కీలక బాధ్యత దక్కింది. తెలుగుదేశం పార్టీ ఆయనకు జోనల్ కోఆర్డినేటర్గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....**

నాపై అపారమైన నమ్మకం ఉంచి, తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్గా నాకు ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు ముఖ్యమంత్రికి నారా చంద్రబాబుకి ,యువ నాయకుడు నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి గోపాలపురం ఎమ్మెల్యేగా ఇప్పుడు పార్టీ జోనల్ కోఆర్డినేటర్గా నా రాజకీయ ప్రయాణంలో మీరు అందిస్తున్న ప్రోత్సాహానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గోపాలపురం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూనే ఏ పార్టీ బలోపేతానికి,సంస్థాగత నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు.

# నరసాపురం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మేక సుధాకర్

**నరసాపురం ఏప్రిల్ 15 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



నరసాపురం డి.ఎస్.పి కార్యాలయంలో ఈరోజు నాలుగు గంటల 15 నిమిషాలకు డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మేక సుధాకర్ అనంతరం మీడియాతో మాట్లాడారు అతను గతంలో మొగల్తూరు ప్రాంతాల్లో పలు హోదాల్లో పనిచేశానని వెస్ట్ గోదావరి జిల్లా ఇంటిలిజెన్స్ రీజన్లో పనిచేసిన అనుభవం ఉందని గతంలో మొగల్తూరు నరసాపురం ప్రాంత ప్రజలతో పనిచేసిన అనుభవం ఉన్నందున ఆఫీస్ సిబ్బందితో నర్సాపురం డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలతో మమేకమై తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని భయం గాని పక్షపాతం గాని లేకుండా లా అండ్ ఆర్డర్ కు లోబడి పని చేస్తానని విలేకరులకు తెలిపారు.

# మహిళా సంఘాలకు రుణ ప్రణాళికపై శిక్షణ



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 15/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్వయం సహాయక సంఘాల సభ్యుల వార్షిక రుణ, జీవనోపాధి ప్రణాళికపైశిక్షణాకార్యక్రమం బుధవారం నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎం సూరమ్మ పలు సూచనలు చేశారు.

వచ్చే ఏడాది సభ్యులకు అవసరమయ్యే బ్యాంక్ లింకేజ్, ఉన్నతి, స్త్రీనిధి, సీఐఎఫ్ రుణాలను గుర్తించి ఇప్పుడే సర్వే ద్వారా నమోదు చేయడం, సభ్యుల పాత అప్పుల నిల్వలను రికార్డు చేసిన తర్వాతే కొత్త ప్రణాళికలు సిద్ధం చేయడం, సంఘం సమావేశాలు నిర్వహించి, సభ్యుల బయోమెట్రిక్ ఆధారంగా వివరాలను సర్వర్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. తీసుకునే ప్రతి రుణాన్ని తప్పనిసరిగా జీవనోపాధి మెరుగుపరుచుకోవడానికే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు హరిబాబు, ధారాలక్ష్మి, వెంకటలక్ష్మి మరియు వీఓఏలు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి







**నెల్లూరు, ఏప్రిల్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం నేలటూరు పాలెం గ్రామంలో రూ. 30.39 లక్షలతో తో నూతనంగా నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో పల్లె సీమలు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్నాయన్న మంత్రి అనంతరం సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

సహచర నేతలతో కలిసి అన్న క్యాంటీన్ లో టోకెన్ తీసుకుని భోజనం చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

శుచి, శుభ్రతతో కూడిన అన్న క్యాంటీన్ భోజనం చాలా బాగుందంటూ కితాబిచ్చిన మంత్రి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లు పేదవాడి ఆకలి తీర్చే అన్నపూర్ణగా మారాయన్న మంత్రి

ఈ కార్యక్రమాల్లో మంత్రితో పాటు పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

# నేలటూరు ఫిష్షింగ్ జెట్టీని సందర్శించిన పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి







**నెల్లూరు, ఏప్రిల్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా ఫిషింగ్ జెట్టీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి, అధికారుల ఆరా తీసిన మంత్రి

ఫిష్షింగ్ జెట్టీలో ఆయా అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశం

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో, సీఈ రాఘవరావు

అనంతరం మత్స్యకారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

స్థానికంగా మత్స్యకారులు జెట్టీలో మౌలిక సదుపాయాల కల్పనపై తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి

మత్స్యకారులకు సంబంధించి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నా దృష్టికి తీసుకొచ్చారు.

కృష్ణపట్నం పోర్టు ద్వారా ఇప్పటికే జెట్టీ నిర్మాణం, కనెక్టివిటీ రోడ్డు, బ్రేక్ వాటర్స్ నిర్మాణం పూర్తి చేశాం నేలటూరులో ఫిషింగ్ హార్బర్ లో చేయాల్సిన పెండింగ్ పనులు 6 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి

స్థానికంగా పడవలు హార్బర్ లోకి రావడానికి డ్రెడ్జింగ్ పనులు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చిన మత్స్యకారులు.

డ్రెడ్జింగ్ అంశంలో రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉంది.కాబట్టి ఈ అంశంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపిన మంత్రి

ప్రస్తుతం ఉన్న జెట్టీకి తీరం అవతల ఒడ్డున మరో జెట్టీ ఏర్పాటు చేయాలని మత్స్యకారులు కోరగా భాగస్వామ్య పక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి.

జెట్టీలో సౌకర్యాలు, కోల్డ్ స్టోరేజ్ వంటివి ఏర్పాటు చేయాలని మత్స్యకారులు కోరగా, గతంలో ఇచ్చిన హామీలన్నీ త్వరలో నెరవేరుస్తామని తెలిపిన మంత్రి

కొత్తగా వచ్చిన ప్రతిపాదనలకు సంబంధించి అధికారులు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారని, అదే సమయంలో ప్రభుత్వం దృష్టికి వాటిని తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపిన మంత్రి.

# జిల్లాలో ప్రతివారం "పల్లె వీక్షణ"

- సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్ హిమాన్షు శుక్ల
- ఆత్మకూరు మండలం నబ్బీ నగరం, బోయిల చిరువెళ్ల గ్రామాల నుంచి పల్లె వీక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్
- గ్రామంలో ప్రభుత్వ పథకాల ప్రత్యక్ష పరిశీలన... ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పల్లె వీక్షణ : కలెక్టర్






**నెల్లూరు(ఆత్మకూరు), ఏప్రిల్ 15: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లాలో గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడం, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు "పల్లె వీక్షణ" అనే సరికొత్త కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బుధవారం శ్రీకారం చుట్టారు.

ఆత్మకూరు మండలం నబ్బీ నగరం, బోయిల చిరువెళ్ల గ్రామాల నుంచి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

బోయిల చిరువెళ్ల గ్రామంలో రైతు సేవా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీ కేంద్రం, హౌసింగ్ కాలనీ, మినీ గోకులం వంటి పలు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, నబ్బీ నగరం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

గ్రామ వీధుల్లో నడుచుకుంటూ ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, స్థానిక అధికారుల పనితీరుపై స్వయంగా ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వారం ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అధికారులతో కలిసి సమగ్రంగా పర్యటించి ప్రజలతో మమేకమవడమే "పల్లె వీక్షణ" కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని సమీక్షిస్తూ, సమస్యలను ప్రజల నుంచే తెలుసుకుని లోటుపాట్లను గుర్తించి వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయా, గ్రామస్థాయిలో అధికారుల పనితీరు ఎలా ఉందో ప్రత్యక్షంగా పరిశీలిస్తామని చెప్పారు.

రైతు సేవా కేంద్రంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్, మొదటి పంట ధాన్యాన్ని మద్దతు ధర కంటే ఎక్కువగా విక్రయించడం సంతోషకరమని పేర్కొన్నారు. రెండో పంటకు కూడా పుష్కలంగా సాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. త్వరలోనే సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించి జిల్లాలో రెండో పంటకు సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే "పల్లె వీక్షణ" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

తొలుత బోయిల చిరువెళ్ల గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఛాంపియన్ ఫార్మర్ ఈగ సుబ్బారెడ్డికి పశువుల దానను, పలువురు రైతులకు నవధాన్యాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వేసవిలో పశువుల దాహం తీర్చేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన నీటి తొట్టెలను పరిశీలించారు. జల్జీవన్ మిషన్ ద్వారా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని పరిశీలించారు.

అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులతో ముచ్చటించారు. వారి అభ్యసన సామర్థ్యాలను నేరుగా పరిశీలించారు. పిల్లలకి అందిస్తున్న ఆహారం, పిల్లల హాజరు నమోదు, బరువు, ఎత్తు మొదలైన విషయాలను తెలుసుకున్నారు. చిన్నారులను కంటికిరెప్పలా కాపాడుకుంటూ విద్యాబుద్ధులు నేర్పించాలని అంగన్వాడి నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ సుజాత, ఐసిడిఎస్ పీడీ హేనా సుజన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ విజయభాస్కర్, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, ఆర్డీవో పావని, తాసిల్దార్ పద్మజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 15 ద్వారకాతిరుమల.**





గోపాలపురంలో సంత మార్కెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బుధవారం ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....**


పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో, ఎంతో ప్రతిష్టాత్మకంగా కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నది. ఈ క్యాంటీన్లో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తామన్నారు. ఎవరూ ఆకలితో ఉండకూడదు అన్నదే సంకల్పంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్‌లో భోజనం చేసి వారి అభిప్రాయాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగాముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు , రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ భాస్కర్ , రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్ , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ ,ఎంపీపీ ఉండవలి సత్యనారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము , రాజమండ్రి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి దొరజీ చౌదరి , నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు అనుబంధ సంఘాల ప్రతినిధులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కేజీబీవీ లో 91 శాతం ఉత్తీర్ణత.
# సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినిలు


M.Sujatha 2nd year Bipc-979/1000 1st Rank KgbvJr. College Pullalacheruvu.


B. Swarna Rekha Group:Bipc 2nd year 900/1000 4th Rank Kgbv pullalacheruvu


B.Venkatamma ,2nd year Bipc 931/1000. Kgbv Jr.College Pullalacheruvu 3rd Rank


S.Amulya 2nd year Bipc 958/1000 Kgbv Jr. College Pullalacheruvu 2nd Rank

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 15 పుల్లలచెరువు.**

పుల్లల చెరువులోని కస్తూరిబా గాంధీ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాని తెలిపారు. ఎం సుజాత 979 మార్కులతో ప్రథమ స్థానంలో, ఏ అమూల్య 958 మార్కులతో రెండవ స్థానంలో, ఏ వెంకటమ్మ 931 మార్కులతో మూడు స్థానంలో, బి స్వామ్యరేఖ 900 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచారని ఆమె తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణి, ఉపాధ్యాయిని లు అభినందించారు

# టిడిపి జోనల్ కోఆర్డినేటర్గా ఎన్నికై ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ నాయకులు.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 15 ద్వారకాతిరుమల.**

తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్గా నియమితులైన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుని బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ద్వారకాతిరుమల మండల పార్టీ నాయకులందరూ కలిసి శాలువా కప్పి సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ పదవి దక్కడంపై గోపాలపురం నియోజకవర్గ టిడిపి నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , ద్వారకాతిరుమల గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు , గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు , పార్టీ నాయకులు , గోరంట్ల చంద్రం ,ఆచంట సత్యనారాయణ , ఎలబాకు రాంబాబు , చల్ల శేఖర్ తదితరులున్నారు.

# జూనియర్ లాయర్‌పై పోలీసుల దాడి నిరసనగా బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ


ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 15**
**కనగానపల్లి, సత్యసాయి జిల్లా,:**

సత్యసాయి జిల్లా కనగానపల్లిలో జూనియర్ న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి పై పోలీసులు దాడి చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, కనగానపల్లి సిఐ శ్రీధర్, ఎస్సైతో పాటు కానిస్టేబుళు చిరంజీవి, ఆంజనేయులు మరియు సిఐ డ్రైవర్ కలిసి తనపై దాడి చేశారని పేర్కొన్నారు.

తాను ఒక కేసుకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు ఆర్‌టీఐ చట్టం కింద పోలీస్ స్టేషన్‌ను సంప్రదించినందుకు కోపంతో, కోర్టు సెలవు రోజు గ్రామానికి వచ్చిన సమయంలో పోలీసులు తనను గవర్నమెంట్ స్కూల్ దగ్గర ఉన్న ప్రజలను అసభ్య పదజాలంతో దూషిస్తూ సిఐ శ్రీధర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు అలా మాట్లాడుతున్న సిఐ శ్రీధర్ దగ్గరికి వచ్చి ఇలా వచ్చినట్లు మాట్లాడటం తప్పు అరే గిరే అనకండి మర్యాదపూర్వకంగా ప్రజలను మాట్లాడించండి. అరేయ్ ఒరేయ్ అని మాట్లాడితే మర్యాదగా ఉండదని సిఐ శ్రీధర్ ని హెచ్చరిస్తే అప్పుడు నిన్ను స్టేషన్కు తీసుకెళ్లి కొడితే అడ్డొచ్చేది ఎవరో చూస్తాం అని చెప్పి విచక్షణ రహితంగా చితకబాదరు. అనంతరం తనను బలవంతంగా జీపులో తీసుకెళ్లి స్టేషన్‌కు తరలించి రాత్రి వరకు కొట్టారని చెప్పారు. తన దగ్గర ఉన్న రూ.3 లక్షలు రూపాయలను కానిస్టేబుల్ ఆంజనేయులు, మరియొక కానిస్టేబుల్ చిరంజీవి, సీఐ శ్రీధర్ జీపు డ్రైవర్ లాక్కున్నారని, రాత్రి 11:30 గంటల సమయంలో సీఆర్‌పీసీ 41గా నోటీసు ఇచ్చి విడుదల చేశారని తెలిపారు. "ఆర్‌టీఐ ద్వారా ప్రశ్నిస్తావా" అంటూ అసభ్య పదజాలంతో దూషించారని కూడా ఆయన వాపోయారు. ఈ ఘటనలో గాయపడిన తాను బంధుమిత్రుల సహాయంతో ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు.

ఈ ఘటనపై అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

జూనియర్ లాయర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ బార్‌అసోసియేషన్‌సభ్యులువిధులనుబహిష్కరించారు. కనగానపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తీరుపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, లాయర్ల రక్షణకు సంబంధించిన చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.

# పొదుపు సంఘాలు చిన్న తరహా పరిశ్రమలతో అధిక లాభాలు సాధించాలి: ఏజీఎం బుల్లయ్య

**అర్ధవీడు, ఏప్రిల్ 15 (జన సముద్రం న్యూస్)**

పొదుపు సంఘాలు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి అధిక లాభాలు పొందాలని మార్కాపురం జిల్లా ఏజీఎం బుల్లయ్య సూచించారు.

అర్ధవీడు మండల మహిళా సమైక్య కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వివోఏలు, ఎంఎస్‌సీలకు జీవనోపాధుల మెరుగుదల, పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించారు.

2026-27 ఆర్థిక సంవత్సరంలో రుణాలు పొందే మహిళల్లో కనీసం 50 శాతం మంది జీవనోపాధులు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామ సంఘంలో కనీసం 20 మంది మహిళలు ఎంటర్‌ప్రైజ్‌లు స్థాపించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

సంఘ సభ్యులే తమ కుటుంబ అవసరాలు, ఉపాధి కోసం రుణ ప్రణాళికలు రూపొందించుకోవడం ద్వారా అవసరమైన సమయంలో రుణాలు







పొందవచ్చని వివరించారు. తీసుకున్న రుణాలను ఉత్పాదక రంగాల్లో వినియోగించి అధిక ఆదాయం సాధించాలని సూచించారు.

నారి, సి.ఆర్.పీలుగా ఎంపికైన మహిళలకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఎస్‌హెచ్‌జీ బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి, ఉన్నతి, సి.ఐ.ఎఫ్., వి.ఆర్.ఎఫ్., ఎస్‌విఈపీ, ఓఎస్ఎఫ్., కమ్యూనిటీ ఎంటర్‌ప్రైజ్ ఫండ్, పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ తదితర పథకాల ద్వారా రుణాలు పొందే అవకాశాలను యాప్‌లో నమోదు చేసి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

పొదుపులు, రుణాలను సమర్థంగా వినియోగిస్తే మహిళల జీవనోపాధులు మెరుగుపడతాయని తెలిపారు. ప్రణాళికల రూపకల్పనలో జిల్లా, మండల, గ్రామ స్థాయి కమ్యూనిటీ సంస్థల ప్రతినిధులనుభాగస్వాములనుచేయాలనిఆదేశించారు .కార్యక్రమంలో ఏపీఎం రమేష్, ఎల్‌సి రంగనాయకులు, శ్రీనిధి మేనేజర్ రాజేశ్వరి, సీసీలు గురువయ్య, శారద, అకౌంటెంట్ శ్రీదేవి, ఎమ్మెస్ సిబ్బంది, వివోఏలు పాల్గొన్నారు...

# మద్దిరేవులలో పోషణ్ పక్వాడా కార్యక్రమం







**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15**

ఏప్రిల్ 9వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు జరిగే పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 15వ తేదీన' పోషిత్ భారత్' జంక్ ఫుడ్ రహిత సమాజం అనే కార్యక్రమాన్ని మద్దిరేవుల పంచాయతీ నందు వంకగడ్డ పల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి అంగన్వాడీ సూపర్వైజర్ రూపాలక్ష్మి మాట్లాడుతూ జంక్ ఫుడ్ అనేటివి ముందుగానే తయారు చేసి ప్యాక్ చేసిన ఆహార పదార్థాలని అవి తినడం వలన గర్భిణీ స్త్రీలైతే కడుపులో పెరుగుతున్నటువంటి పిండం పైన ప్రభావం చూపుతుందని అలాగే చిన్నపిల్లలు తింటే ఎదుగుదల లోపించి ఆ జీర్ణ సమస్యలు వచ్చి కడుపు నొప్పితో బాధపడతారని తెలియజేశారు ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే మన చుట్టూ లభించేటటువంటి తాజా కూరగాయలు ఆకుకూరలతో, పళ్ళు చిరుధాన్యాలు ఉడికించిన గుగ్గిల్లు ఇంటిలో చేసినటువంటి ఆహార పదార్థాలను తీసుకోవడం, వలన ఎటువంటి అనర్థాలు ఉండవని ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు.

మనం ఆచరించడమే కాకుండా పక్క వారికి కూడా తెలియజేయడం వలన సమాజమంతా కూడా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రుక్మిణి, పవనకుమారి, ప్రసన్న,లక్ష్మీదేవి,సుభాషిని నాగవేణి, సుగుణ, ఏఎన్ఎం విజయ,ఆశా వర్కర్ కళావతి గర్భిణీలు,బాలింతలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కారంపూడిలో ప్రజా దర్బార్..!




శాసనసభ్యుల వారి కార్యాలయం, మాచర్ల

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా , ఏప్రిల్ 15**

కారంపూడి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం లో గురువారం ఉదయం 10.30 నిమిషాలకు ప్రజాదర్బార్ నిర్వహించబడుతుందని శాసన సభ్యులు వారి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. స్వయంగా శాసనసభ్యులు తమ అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.కారంపూడి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాదర్బార్ లో సమస్యలను అర్జీలు సమర్పించే వారు తప్పనిసరిగా ఆధార్ జిరాక్స్ ను జత చేయాలని కోరింది. మండలంలో ఎవరికైనా సమస్యలు ఉంటే శాసనసభ్యుల వారి దృష్టికి అర్జీల ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం కారంపూడిలో జలజీవన్ మిషన్ కార్యక్రమానికి శంకుస్థాపన చేపట్టనున్నారని తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఘనత

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 15/ జనసముద్రం న్యూస్ :**



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు ఎఫ్.ఏ.సి ప్రిన్సిపాల్ సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.వై.ఎన్.వి.డి. చరణ్ 975 మార్కులతో మండలంలో కళాశాలను అగ్రస్థానంలో నిలపగా. సి.ఆర్. రమ్య ప్రియ (సిఈసి-947), జి. శ్రీదేవి (బైపిసి-945), ఎమ్.శ్యాములు (సిఎప్టి-875), ఎం. వెంకన్న బాబు (ఎం&ఎటి-793), ఎస్. సాయి దుర్గ (ఒఎ-708) ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు బీ మహేశ్వరి (455 ఎంపీసీ), పివిఎల్ మౌనిక (444 ఒఎ), ఎం అనూష (432 సిఈసి), టి వెంకటేశ్వరరావు (424 ఎం&ఎటి), కె ఎన్ డి గణేష్ (409 సిఎప్టి), సిహెచ్ దుర్గానందిని (387 బైపిసి) అత్యధిక మార్కులు సాధించారు. కళాశాల మొత్తం మీద ప్రథమ సంవత్సరంలో 43 శాతం, ద్వితీయ సంవత్సరంలో 64 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా. గత ఏడాదితో పోలిస్తే 2 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ఈ సందర్భంగా రామ్ కుమార్, బాబురావు, కోటేశ్వరరావు, శేఖర్ బాబు, చిన్నారావు, జయప్రకాష్ తదితర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. అలాగే వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికల కళాశాల) నందు ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థునులు జి. విజయలక్ష్మి 971, ఎన్. సంధ్యాదేవి 933, కె జాహ్నవి 919, బైపిసి చెందిన వై. సత్య పూజిత 841, ఎం. భార్గవి 801, ఎం. వెంకటలక్ష్మి 759 ప్రతిభను కనబరచగా, ఎంపీసీ మొదటి సంవత్సరం ఎ. సంధ్యన 462, జి. రూప కళ్యాణి 457, ఎం శిరీష 443, బైపీసీ మొదటి సంవత్సరం పి.దేవిప్రియ 335, వి.శిరీష 317, ఆర్.అమృత వర్షిణి 305 మార్కులతో రాణించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు ఎన్ వి వి సత్యనారాయణ తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, బైపిసి ద్వితీయ సంవత్సరం 56 శాతం, ఎంపీసీ మొదటి సంవత్సరం 95 శాతం, బైపిసి మొదటి సంవత్సరం 46 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# చెన్నకేశవుని సేవలో శోభారాణి..!






**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 15**

మాచర్ల పట్టణంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి జూలకంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా బుధవారం ఆలయంలో జరిగిన 16 రోజుల పండుగ ఉత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన శోభారాణికి ఆలయ కమిటీ చైర్మన్ కొమెర అనంతరాములు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో ఓటర్ల జాబితాల ప్రదర్శన




**తూర్పుగోదావరి/ సీతానగరం/ఏప్రియల్ 15/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని 21 పంచాయతీలో పరిధిలో బుధవారం ఓటర్ల జాబితాలను ప్రదర్శించినట్లు డిప్యూటీ ఎంపీడీవో కె వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఆదేశాల మేరకు అన్ని పంచాయతీల నందు ఇప్పటి నుండి ఎన్నికలు ప్రారంభం వరకు ఓటర్ లిస్టులు అందుబాటులో ఉండడం జరుగుతుందని, దీనిలో మార్పులు, సవరణలు, తొలగింపులు ఉన్న ఎడల పంచాయతీ సిబ్బందిని సంప్రదించి, సవరణలు చేసుకోవాలని ప్రజలను కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో చరిష్మా ప్రతిభ.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 15**

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ కంచన గూడెం గ్రామానికి చెందిన మారుమూడి చరిష్మా ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అత్యధికంగా 979 మార్కులతో రికార్డు సాధించింది. చరిష్మా చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని. కళాశాల చరిత్రలోనే ఇంత అత్యధిక మార్కులు సాధించిన ఘనత చరిష్మాకి దక్కిందని అధ్యాపకులు, తల్లిదండ్రులు బంధుమిత్రులు ప్రశంసించారు.

# టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ నియామకంపై హర్షం.



**కుక్కునూరు ఏప్రిల్ 15, 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

40 దశాబ్దాల పైబడి చరిత్ర కలిగి ఉన్న తెలుగుదేశం పార్టీకి నూతన ఉత్తేజం ఉత్సాహం కల్పించే విధంగా నారా లోకేష్ ను వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా నియమించడం జరిగింది. నియామకంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది. ఈ క్రమంలో కుక్కునూరు మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సాహాలను వ్యక్తపరిచారు. లోకేష్ బాబు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్గా ఉండటం తెలుగుదేశం పార్టీకి మహర్దశగా పరిగణించారు. మండలంలోని కార్యకర్తలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివరావు, తాళ్ళూరి సురేష్, కుకునూర్ మురళీ మోహన్, వనమా భాగ్యలక్ష్మి, కరి వెంకటరామారావు, అల్లాడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్

**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 15 జనసముద్రం న్యూస్**



ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుండి ఐఐటి నీట్ ఫలితాలలో సత్తా చాటుతున్న బీరం విద్యార్థులు ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలకు చిరునామాగా మార్చారు అని అన్నారు.
ఎంపీసీలో 470 మార్కులకు గాను బండి ప్రణీత్ రెడ్డి - 467
షేక్ అబ్దుల్ మోహిత్ - 467
సి జగన్మోహన్ రెడ్డి - 466
బి ఓబుల్ రెడ్డి - 466
డి వెంకట హాసిని - 465
పి సాయి జస్వంత్ రెడ్డి - 465
ఎన్ నవీన్ కుమార్ రెడ్డి - 465
పి మహమ్మద్ సేఫ్ - 465
బైపీసీలో - 455 గాను
ఎఫ్ షేక్ రైదా ఐమన్ - 451
కె లాస్య అమృతప్రియ - 450
దార హస్మిత - 450
రెండవ సంవత్సరం ఫలితాలలో
1000 మార్కులకు గాను
టీ ప్రణతి రెడ్డి - 992
డి సృజన్ మాన్య - 989
సి లిఖితారెడ్డి - 989
జి వెంకట భావన - 988
జి భాగ్యశ్రీ - 987
జి తస్లీమ్ భాను - 986
ఎస్ ఉస్మాన్ -986
కే వెంకట మేఘన - 985
షేక్ అప్సర్ - 985
సి పూజిత రెడ్డి - 985
మొదటి సంవత్సరం ఎంపీసీలో 460 కి పైగా మార్కులు 51 మంది విద్యార్థులు,
బైపీసీలో 440 పైగా మార్కులు 19 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం ఫలితాలలో 980 పైగా 27 మంది విద్యార్థులు సాధించారు.
కార్యక్రమంలో చైర్‌పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ విద్యార్థిలందరూ ఇప్పుడు సాధించిన విజయాన్ని పునాదిగా చేసుకుని భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆశీర్వదించారు. డైరెక్టర్ బీరం స్వాతి మాట్లాడుతూ బోర్డు ఫలితాలలో మా విద్యార్థులు సాధించిన విజయాలు రాబోయే ఐఐటి నీట్ ఫలితాలకు నాంది అని అన్నారు .ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ భాస్కర్ రెడ్డి, హేమచంద్ర,బషీర్, శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని పంచాయితీల్లో ఓటర్ల జాబితా ప్రచురణ..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్ 15.**





మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ రాజ్ ఓటర్ల జాబితా ప్రచురణ చేసినట్లు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ రాజ్ ఎన్నికల కోసం తుది ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆ జాబితాలను కార్యాలయాల్లోని నోటీసు బోర్డుల్లో ప్రదర్శించారు. ఈ జాబితా ప్రతి పంచాయతీలోని గ్రామ సచివాలయం, పంచాయతీ కార్యాలయం మరియు ప్రధాన ప్రజా ప్రదేశాల్లో అందుబాటులో ఉంచారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ప్రధాన వివరాలు:

1. జాబితా లభ్యత స్థలాలు: గ్రామ సచివాలయం, పంచాయతీ కార్యాలయం, గ్రామ పంచాయతీ కేంద్రంలోని నోటీస్ బోర్డు.
2. ఫిర్యాదులు, అభ్యంతరాలు: జాబితాలో ఏమైనా లోపాలు (పేరు లేకపోవడం, చిరునామా తప్పిదాలు, చనిపోయిన లేదా మారిన వారి వివరాలు) ఉంటే, సంబంధిత గ్రామ సచివాలయంలో లేదా ఎన్నికల సంబంధిత అధికారి కార్యాలయంలో నిర్ణీత ఫారంలో ఫిర్యాదు చేసుకోవచ్చు.
3. గడువు: అభ్యంతరాలు స్వీకరించడానికి ఈ నెల 25వ తేదీ వరకు గడువు ఉంటుంది.
4. కొత్త పేర్ల నమోదు: 18 సంవత్సరాలు నిండిన (తేదీ ప్రకారం) ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ పేర్లు నమోదై ఉన్నాయో లేదో ధ్రువీకరించుకోవాలి. పేరు లేని వారు నిర్దేశిత ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు గ్రామస్తులు విధిగా ఈ జాబితాను పరిశీలించి, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో సహకరించాలని అధికారులు కోరారు.
మరిన్నివివరాలకుసంబంధిత గ్రామ సచివాలయాన్ని లేదా మండల పరిధిలోని ఎన్నికల కార్యాలయాన్ని సంప్రదించగలరు. గ్రామ పంచాయతీల ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామ్యం చాలా ముఖ్యం. నిబద్ధతతో ఓటు వేసేందుకు మీ పేరు ఈ జాబితాలో ఉండేలా చూసుకోండని ఎంపీడీఓ ఇమ్రాన్ కోరారు.

# ఎర్రచందనం స్మగ్లర్ల వేటలో వేగం పెంచండి: జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్..

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఏప్రిల్ 15:**



అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని, జిల్లా ఎస్పీ, ఆదేశించారు. బుధవారం మదనపల్లిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎర్రచందనం కేసుల పురోగతిపై ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కేవలం నిందితులను అరెస్ట్ చేయడం మాత్రమే కాకుండా, వారికి కోర్టులో కచ్చితంగా శిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలి.
చార్జ్ షీట్లను గడువులోపు దాఖలు చేయాలి. సాక్షుల విచారణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిరంతరం కోర్టు వ్యవహారాలను పర్యవేక్షించాలి. గతంలో ఎర్రచందనం కేసుల్లో ఉన్న వారి కదలికలపై నిఘా ఉంచాలి. పరారీలో ఉన్న ముద్దాయిలు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్న వారి కోసం అవసరమైతే 'రెడ్ కార్నర్ నోటీసులు' జారీ చేయాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారిని పట్టుకోవాలి. స్మగ్లింగ్ జరిగే ప్రధాన మార్గాలను గుర్తించి, చెక్ పోస్టుల వద్ద నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలి.
టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు, కోర్టు సిబ్బంది మరియు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం.వెంకటాద్రి, మదనపల్లి డిఎస్పీ బి.పావని, పలువురు సీఐలు, ఎస్ఐలు మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుందుర్పిలో కల్చరల్ అండ్ స్పోర్ట్స్ వీక్ కార్యక్రమం.

**కుందుర్పి ఏప్రెల్ 15 జనసముద్రం న్యూస్ ;**





పాఠశాల దశలోనే విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు ముఖ్యమని , వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆసక్తి కనబరిచి రాణించేలా ప్రతిభను చాటాలని , మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థులను కోరారు. బుధవారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కల్చరల్ అండ్ స్పోర్ట్స్ వీక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,
ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, యం.గోపీచంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు, లక్ష్మీ దేవి, తిప్పేస్వామి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,యు, రాంబాబు ముఖ్య అతిధులకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా,ఈ పోటిలులలో విజేతలకు బహుమతులు ప్రధాన చేయడమైనది.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీదేవి, తిప్పేస్వామి మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు మరియు సాంస్కృతికకార్యక్రమాలపైఆసక్తిపెంపొందించుకోవడం చాలా అవసరమని తెలిపారు,
ప్రభుత్వాదేశాలతో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పాఠశాలలో కల్చరల్ అండ్ స్పోర్ట్స్ వీక్ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు, క్రీడల వల్ల విద్యార్థులకు శరీరము భౌతికంగా ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడుతుందని తద్వారా మానసిక ఎదుగుదల ఉంటుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె. క్రిష్ణమూర్తి, పి.అరుణ, హనుమంతప్ప, సుబ్బరామప్ప,రామాంజనేయులుహనుమంతరాయుడు, నగేష్ బాబు, మహేష్,రాజేశ్వరి, నాగవేణి, గీతారాణి,దామోదర్,సుధామణి,రోచనాపాణి, లింగరాజు భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్. ఓబుళమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, వీరేష్, మంజునాథ పాల్గొన్నారు.

# నూతన అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 15**



ఏలూరు జిల్లా చింతలపూడి అగ్నిమాపక కేంద్రానికి ఎంతోకాలంగా వాహనం లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళగా ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి నూతన వాహనాన్ని కేటాయించే లాగున చర్యలు తీసుకున్నారు. ఈరోజు వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పలువురు హర్షణ వ్యక్తం చేశారు.



# డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబుకు ధర్మారాయుడి సన్మానం.

**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్.15,గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. .**

కాకినాడ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డి.ఎల్.వి.రమేష్‌బాబును మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ దేవస్థాన తొలి మేనేజర్, తరకటూరు ఎంపీటీసీ సభ్యులు జక్కా ధర్మారాయుడు మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. ధర్మారాయుడికి అత్యంత ఆప్తులు అయిన రమేష్‌బాబుకు పూలమాల వేసి సన్మానించారు.

# పారిశుధ్య నిర్వహణ మరింత బలోపేతం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.15.**



మండలంలోని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసే దిశగా ంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అన్ని పంచాయతీ గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో చెత్త వేరు చేయడం, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు యొక్క నిర్వహణపై కార్యదర్శులకు ఎంపీడీఓ ఇమ్రాన్ సూచనలను ఇచ్చారు. అలాగే రోజువారీ నీటి నాణ్యత పరీక్షలు మరియు క్లోరినేషన్ ప్రక్రియలపై సమగ్రంగా ఆయన చర్చించారు.
గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించేందుకు సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఇమ్రాన్ సూచించారు. డెప్యూటీ ఎంపీడీఓ వి.ఎలీషారావు, మండలంలోని అన్ని పంచాయతీ గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విధులకు దూరంగా నైట్ వాచ్మెన్ తొలగించాలి: డాక్టర్ మహబూబ్ వలి



**మార్కాపురం ఏప్రిల్ 15 (జన సముద్రం న్యూస్)**

తర్లుపాడు మండలం తుమ్మలచెరువు జడ్పీహెచ్ పాఠశాలలో నైట్ వాచ్మెన్ విధులకు నిర్లక్ష్యం వహిస్తున్నాడని గ్రామస్థులు, విద్యా కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. విధులకు హాజరు కాకుండా వ్యక్తిగత పనుల్లో నిమగ్నమవుతున్నాడని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు.
ఈ నేపథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రం అందజేశారు. అలాగే మండల, జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.
పాఠశాలలో లక్షల విలువైన ఆస్తులు, ముఖ్యమైన విద్యార్థుల రికార్డులు ఉన్న నేపథ్యంలో నైట్ వాచ్మెన్ నిర్లక్ష్యం తీవ్ర సమస్యగా మారిందని డాక్టర్ మహబూబ్ వలి పేర్కొన్నారు. విధులకు దూరంగా ఉంటున్న వాచ్మెన్‌ను వెంటనే తొలగించి, బాధ్యతాయుతంగా పనిచేసే వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు.
ఈ మేరకు ఆధారాలు, గ్రామస్థులు మరియు విద్యా కమిటీ సభ్యుల సంతకాలతో కూడిన పత్రాలను అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

# మాకు న్యాయం చేయండి మహాప్రభో

**మొగల్తూరు ఏప్రిల్ 15 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామపంచాయతీ పరిధి అడబాలవారి మెరక లో నివాసముంటున్న అడబాల రామకృష్ణ సన్నాఫ్ భూషణం లకు సంబంధించిన మెరక భూమి సర్వేనెంబర్ 448 బై 9 గల భూమి 76 సెంట్లు 1942లో పూర్వికులు ఆస్తి దానిని మా తండ్రిగారైన భూషణం 2007లో మా ఇద్దర అన్నదమ్ములకు రాసి ఇచ్చారు, 2008లో చిన్న మిల్లి గోపాలం (కోయిట) మా భూమిని లేకర్ పట్టపు రాము ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది, దీనిపై మేము కోర్టును ఆశ్రయించగా, కోర్టు వారు రెండుసార్లు మాకు అనుగుణంగా తీర్పు ఇవ్వడం జరిగింది, అంతేకాకుండా కోయిట గోపాలం మృతి చెందడంతో వారి కుమారులు మమ్ములను ఆస్తిలో అడుగుపెట్టనీయకుండా దౌర్జన్యం చేస్తూ మమ్ములను చిత్రహింసలకు గురి చేస్తున్నారు, మేము దీనిపై పోలీస్ స్టేషన్ లో పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు, న్యాయం జరగలేదు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పందించి మాకు న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నాము.



# ఎలకల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నిమ్మనపల్లి, ఏప్రిల్ 15:-**

ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన యువకుడు మృతి చెందాడు. నిమ్మనపల్లె మండలం జరిగిన ఘటనపై కుటుంబీకుల కథనం.. రాచవీటి వారి పల్లి పంచాయతీ గుండ్ల బురుజుకు చెందిన లేట్ శివ కొడుకు కుమార్ ఆచారి(20) మద్యం మత్తులో ఇంట్లోని ఎలుక మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం తెలిసిందే. కుటుంబసభ్యులు స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి, చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో రుయాకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడని తెలిపారు.

# స్పీడ్ బ్రేకర్లు వేయాల్సిందిగా అధికారులకు మనవి చేసిన సంభోజు వేణు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 15;**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ ( 16వ వార్డు) లో నూతనంగా సిమెంటు రోడ్డు వేస్తున్న సందర్భంగా రైల్వే డిపార్ట్మెంట్ సెక్షన్ ఇంజనీర్ ని వార్డు ఇన్చార్జి సంబోజు వేణు, వార్డు అధ్యక్షుడు అడిగొప్పల విజయ్ కుమార్ , ఉపాధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా వారు వార్డులో ఒక ఐదు బజార్లు సిమెంటు రోడ్డుకు అనుసంధానంగా వచ్చిన చిన్న గ్యాప్ లను పూర్తి చేయవలసిందిగా, సిమెంటు రోడ్డు కు గతంలో ఉన్న విధంగా స్పీడ్ బ్రేకర్లు వేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. దీనికి ఇంజనీర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఘనంగా  బడి బాట కార్యక్రమం పట్టిన అధికారులు.



**కుందుర్పి, ఏప్రిల్ 15 జనసముద్రం న్యూస్ :**

మండలం కుందుర్పి గ్రామం నందు "బడి బాట కార్యక్రమం" లో భాగంగా 5 సంవత్సరములు నిండిన పిల్లలను తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని చెబుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత యూనిఫామ్, తల్లికి వందనం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్మార్ట్ టీవీ, ఇంగ్లీష్ ల్యాబ్ ద్వారా బోధన కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మండల విద్యా శాఖ అధికారులు ఐ.లక్ష్మీదేవి మేడం గారు, హెచ్.యన్. తిప్పేస్వామి సార్ గారు కుందుర్పి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణమూర్తి గారు, కుందుర్పి ఉన్నత పాఠశాల చైర్మన్ ఎం. రాంబాబు గారు,కుందుర్పి పడమర పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ధరణి కుమారి మేడం గారు,ఉపాధ్యాయులు కె. బాబు, యల్.సావిత్రమ్మ, వై. మల్లికార్జున,కె.తిప్పేస్వామి జ.క్రా మోహన్ బాబు పాల్గొనడం జరిగింది.



## మే 9వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ : ఎస్. శ్రీనివాస్ కళ్యాణ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 15;**

మాచర్ల పట్టణం లోని కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం 09.05.2026న జరగనున్నదని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శ్రీనివాస్ కళ్యాణ్ తెలియజేశారు.

## రెండవ రోజు ప్రత్యేక గ్రామసభలు



మిర్తిపాడులో మాట్లాడుతున్న గౌరీ దేవి



నాగంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మార్వో శ్రీనివాస్

**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 15/ జనసముద్రం న్యూస్:**

మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామసభలు నిర్వహణలో భాగంగా బుధవారం రెండవ రోజు ఏడు గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఉండేశ్వరపురం, నాగంపల్లి, మిర్తిపాడు, నల్గొండ, మునికూడలి, కాటవరం, పురుషోత్తపట్నం ఏడు గ్రామ పంచాయతీల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు అయినా ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణి గౌరీ దేవి పాల్గొని, గ్రామంలోని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచితంగా వైద్యం అందించిన సచివాలయం వెటర్నరీ డాక్టర్

**జనసముద్రం న్యూస్ 15 ఏప్రిల్ 2026**

అమడుగురు మండలం తుమ్మల పంచాయతీ జౌకళ గ్రామంలో సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ రిహానా మరియు అదేవిధంగా పాడి పశువుల గురించి ఎం ఈ ఎఫ్ యాక్షన్ ఇంజక్షన్ పాడి పశువులకు సరైన సమయంలో యాక్షన్ పశువులకు వేయకుంటే మరియు నోట్లో పుండ్లు అదేవిధంగా జల్లు కార్చడం బొబ్బలు రావడం జరుగుతుంది మరియు పాలు రాకపోవడం ఆవులు చనిపోవడం జరుగుతుందని వివరించింది మరియు పాడి పశువులకు యాక్షన్ ఇంజక్షన్ వేయడం వల్ల మంచి జరుగుతుందని తెలిపారు.

మరియు తుమ్మల సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ రిహానా మరియు పూలుకుంటపల్లి సచివాలయం హాఫియా తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి దహన సంస్కారాలు


**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 15 ;**




మాచర్ల స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 15.04.2026 అనగా బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు గుర్తు తెలియని అనాధ శవానికి దహన సంస్కారాలు నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలియజశారు. యాచక వృత్తి చేసుకొంటూ కొన్ని సంవత్సరాలుగా మాచర్ల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న గుర్తు తెలియని 43 సంవత్సరాలు గల ఒక స్త్రీ అకస్మాత్తుగా ఎండల వేడికి తాళ లేక చనిపోయింది. ఈ విషయం గమనించిన ఆ పరిసర ప్రాంతాల వారు మాచర్ల పట్టణ పోలీస్ వారికి తెలియజేయగా పట్టణ ఎస్సై వెంకట్రావు వెంటనే స్పందించి అక్కడ పరిస్థితిని అంతా గమనించి ఆమెకు ఎవరూ లేరన్న విషయాన్ని చుట్టుపక్కల వారి ద్వారా తెలుసుకొని ఆ శవాన్ని మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్లోని మార్చురీ రూమ్ లో ఉంచారు. మీడియా వారందరికీ తెలియజేసిన గత నాలుగు రోజులుగా ఎవరు రాకపోయేసరికి ఆమెకు దహన సంస్కారాలు చేయవలసిందిగా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి గారిని కోరగా ఆయన వెంటనే స్పందించి, పోలీసుల ద్వారా ఒక లెటర్ తీసుకొని తమ సభ్యుల సహకారంతో దహన సంస్కారాలు నిర్వహించారు. మాచర్ల పట్టణంలో అనేక సంవత్సరములుగా అనాధ శవాలకు మరియు ఏ దిక్కు లేని వారికి దహన సంస్కారాలు చేస్తున్న స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారిని ప్రతి ఒక్కరూ అభినందిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కండ్లకుంట అంగన్వాడీ టీచర్ చెన్నుపల్లి రుక్మిణి, గవర్నమెంట్ టీచర్ గండ్రకోట శివసుందర వరప్రసాద్, మహిమా సిల్క్ షోరూమ్ అధినేత వెంకటేశ్వర్లు, పి హరిబాబు ,ఎం పాపిరెడ్డి ,బ్రహ్మారెడ్డి ,సాల్మన్ ఖాన్ ,పులి ప్రసాదు, చంద్రయ్య మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్కులతో ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఉత్తీర్ణత సాధించిన నిశ్చల్

- అభినందించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్
- అభినందించిన కాలేజీ సిబ్బంది
- సంతోషం వ్యక్తం చేసినా కుటుంబసభ్యులు






**జనసముద్రం న్యూస్, గోపాలపట్నం,విశాఖపట్నం,ఏప్రిల్16,**


పులిచెర్ల నిచ్చల్ ఫస్టియర్ ఎంపీసీ రిజల్ట్స్ వచ్చింది ఈరోజు. శ్రీ చైతన్య రామన్ భవన్ వన్ అసిల్మెట్ట. మంచి మార్కులు వచ్చాయని స్కూలు యాజమాన్యం మరియు ఫ్రెండ్స్ స్టాఫ్, వాళ్ల తల్లిదండ్రులు పులిచెర్ల ఫణి కుమార్ మరియు యశోద అభినందనలు తెలియజేయడం జరిగినది. మరియు సెకండ్ ఇయర్ కూడా ఇదే విధంగా మార్కులు తెచ్చుకుని ఐఐటి కొట్టాలని స్కూలు యాజమాన్యం మరియు తల్లిదండ్రులు తెలియజేయడం జరిగినది. అలాగే టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగినది. ఫ్యూచర్లో ఇలాంటివి ఎన్నో సాధించాలని పల్ల శ్రీనివాస గారు ఆశీర్వదించారు.

## బిగ్ బ్రేకింగ్  బిగ్ బ్రేకింగ్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కీలక పదవి, జిల్లాలో సంబరాలు, కొద్దిసే కొద్దిసేపటికి కిందనే ఉత్తర్వులు జారీ.



**నెల్లూరు, ఏప్రిల్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టిడిపి అత్యున్నత నిర్ణయాత్మక కమిటి పొలిట్ బ్యూరో



సభ్యులురాలిగా నియామకం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి టీడీపీ పొలిట్ బ్యూరోలో చోటుహర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా టిడిపి నే తలుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి కీలక బాధ్యతలు అప్పగించడంపై కోవూరులో మిన్నంటిన సంబరాలుసమర్ధురాలైన నాయకురాలిని గుర్తించిన అధినేతకు ధన్యవాదాలు తెలుపుతున్న నెల్లూరు జిల్లా టీడీపీ శ్రేణులు రాజకీయాల్లో మహిళలు రాణించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి అత్యున్నత బాధ్యతలు ఇచ్చినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్కు కు కృతజ్ఞతలు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియామకంతో నెల్లూరు జిల్లాలో తిరుగులేని శక్తిగా టీడీపీజోష్లో క్యాడర్ రాష్ట్ర స్థాయి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించనున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గంలో వెల్లివిరిసిన ఆనందం పదవి ఏదైనా బాధ్యతగా భావించే ప్రశాంతి రెడ్డి పొలిట్ బ్యూరోలో చేరడం జిల్లాకు గర్వకారణం.

## ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కృష్ణవేణి విద్యాసంస్థల ప్రభంజనం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఏప్రిల్ 15 ;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి కాలేజీ ప్రభంజనం సృష్టించింది. ఈ కాలేజీలో ప్రథమ సంవత్సరం విద్యార్థిని కాకర్ల.దేవి నాగలక్ష్మి దుర్గ 470 కి 467 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానాన్ని ఎంపీసీ (ఎంసెట్) గ్రూప్ లో 470 కి 461 మార్కులతో తాటిపత్రి శ్రీవల్లి కైవసం చేసుకుంది.

అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థి పఠాన్ జహీర్ ఖాన్ 1000 మార్కులకు 988 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అలాగే 1000 కి 981 మార్కులతో షేక్. షాజియా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.

మరియు సిఇసి గ్రూప్ నందు ప్రథమ సంవత్సరం షేక్ షబీనా 500 కి 484 మార్కులు రాగా, ద్వితీయ సంవత్సరం నందు జంగా లక్ష్మీదేవి ప్రసన్న 1000 మార్కులకు గాను 912 మార్కులు సాధించి పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అన్ని గ్రూప్స్ నందు ప్రథమ సంవత్సరం నందు 400 కి పైగా సాధించి విద్యార్థులు 82 మంది కాగా, రెండవ సంవత్సరం నందు 900 పైన సాధించిన విద్యార్థులు 42 మంది ఉన్నారు. ఈ అద్భుతమైన మార్కులు




సాధించి విద్యార్థులను అభినదించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, డైరెక్టర్స్ గుమ్మడి సుబ్బారావు, చిక్కాల శ్రీనివాసరావు మరియు అధ్యాపక బృందం ఉన్నారు.

## ఎనిమినేటర్లు మరియు సూపర్వైజర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 15;**

మాచర్ల పట్టణంలోని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ నందు ఎన్యూమరేటర్లు మరియు సూపర్ వైజర్ లకు శిక్షణ కార్యక్రమం ఈనెల 15, 16, 17 మరియు 21, 22, 23 తేదీలలో జరుగుచున్నది.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని మునిసిపల్ కమీషనర్ డి. వేణుబాబు మరియు తహసీల్దార్ కిరణ్ కుమార్ పర్యవేక్షించారు.ఫీల్డ్ట్రైనర్లు శిక్షణను సమర్థవంతంగా నిర్వహించారు. థఈ కార్యక్రమంలో జన గణన (జవఅంబం) ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, డేటా సేకరణ పద్ధతులు, హౌస్ లిస్టింగ్, వ్యక్తిగత వివరాల నమోదు, అలాగే డిజిటల్ యాప్ వినియోగంపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి ఎన్యూమరేటర్ తన బాధ్యతలను



కచ్చితత్వంతో, సమయపాలనతో నిర్వహించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ డి.వేణు బాబు మాట్లాడుతూ.. గణన కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని, అందరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

తహసీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ఫీల్డ్ లో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి, ప్రజలతో సమన్వయం సాధిస్తూ పని చేయాలని సిబ్బందికి సూచించారు.

అదనంగా, ఫీల్డ్ లో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు, ప్రజలతో సమన్వయం సాధించే పద్ధతులపై ప్రత్యేకంగా చర్చించారు.

శిక్షణలో భాగంగా ప్రాక్టికల్ సెషన్లు మరియు ప్రశ్నోత్తర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఈ శిక్షణలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బంది పనితీరు మెరుగుపడి, గణన కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 15:**

## చట్టసభల్లో మహిళా గళం పెరిగితే దేశానికే బలం : మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు కోరారు.

ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంభనే ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు. మూడు రోజులు జరగనున్న పార్లమెంటు సమావేశాలలో మహిళ రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పెంపు కు ఆమోదం తెలపాలని కోరారు.

అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు.

మహిళలకు రాజ్యాధికారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం ఉందన్నారు.

తెలుగుదేశం పార్టీలో మహిళలకు మొదటి నుంచి అగ్రతాంబూలమే కల్పించారని, ఆపరేషన్ సింధూర్ తో మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు.

నారీ శక్తితో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు మరోసారి పెద్దపీట వేసిందని, అన్ని రాజకీయ పార్టీలు వ్యక్తిగత విషయాలు పక్కన పెట్టి చట్టసభల్లో మహిళ రిజర్వేషన్బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామని చెప్పారు. ఏ ప్రభుత్వం కూడా మహిళలకు ఇవ్వని 33 శాతం రిజర్వేషన్ ను ఎన్డీఏ ప్రభుత్వం కల్పించడం హర్షణీయం, తమ నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంమహిళారిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తుందని, తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళలకు పెద్దపీట వేసి వారి అభివృద్ధికి బాటలు వేసిందని, విద్య, వైద్య, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ, క్రీడా, యుద్ధ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తూ తమ సత్తాను ఇప్పటికే చాటుకున్నారని, ఇప్పటికే మహిళా తల్లులు తమ సత్తాను చాటి ప్రపంచానికి సగర్వంగా నిలవడం అభినందనీయం అన్నారు.

అలాంటి మహిళ తల్లులకు చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని కల్పించి నారీ గళాన్ని దశ దిశల వ్యాప్తి చెందేలా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నట్టు చెప్పారు. తమ నాయకుడు సీఎం చంద్రబాబు నేతృత్వంలో నియోజకవర్గాల పెంపు వంటి బృహత్తర నిర్ణయం తీసుకోవడం ఎంతో గర్వకారణం అని యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు.

తద్వారా రాష్ట్రంలో పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, పార్లమెంటు సమావేశాలలో నియోజకవర్గాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని, 16, 17, 18 తేదీలలో జరగనున్న పార్లమెంటు సమావేశాలలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి మద్దతు తెలపాలని కోరుతున్నట్లు, మహిళల రాజ్యాధికారమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలియజేసుకుంటున్నామని యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు.

## రామంతాపూర్ లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15: డిండి :-**

ఐసిడిఎస్ దేవరకొండ ప్రాజెక్టు పరిధిలో గల గుండ్లపల్లి డిండి మండలంలోని రామంతాపూర్ గ్రామంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు సెక్టార్ సూపర్వైజర్ కే రమణ హాజరైనారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి మైలురాళ్లను గుర్తించడానికి డ్రైవ్ నిర్వహించడం,విహెచ్ఎస్ఎన్డీల సమయంలో పిల్లల అభివృద్ధిని గుర్తించడంలో తల్లిదండ్రులకు, సంరక్షకులకు,అవగాహన కల్పించారు.

అధిక పోషకాలు ఉండే చిరుధాన్యాల వినియోగం,



ఆరోగ్యకర చిరుధాన్యాలలోని అధిక పోషక విలువలు గురించి అవగాహన కల్పించారు.1000 రోజుల కార్యక్రమం గురించి వివరించారు.చిన్న పిల్లల ఆహారం,న్యూట్రిషన్ ఫుడ్, బ్రెయిన్ డెవలప్మెంట్,భేటీ



బచావో-బేటి పడావో,బాల్య వివాహాల నివారణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఐసిపివి అంజలి,ఎన్డీవో గమ్య,మీనా కుమారి, పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడి టీచర్ పి.జయమ్మ,తల్లులు,గర్భిణీలు,బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఇసుక రాంపులపై అక్రమాల పర్వం గిరిజనుల పేరుతో కోట్ల దందా...!







**అశ్వాపురం మండలం,జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలంలో రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులతో నడుస్తున్న గిరిజన ఇసుక సొసైటీలలో భారీ అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాంనగర్, బట్టీల గుంపు ఇసుక రాంపుల వద్ద పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారింది.

**గిరిజనుల పేరిట కాంట్రాక్టర్ల దందా...**

గిరిజనుల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఇసుక సొసైటీలను కొంతమంది గిరిజనేతర కాంట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని, అమాయక గిరిజనులను కేవలం కూలీలుగా మార్చి భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజనుల హక్కులను హరించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**నిబంధనలు తుంగలో తొక్కిన తవ్వకాలు...**

నది గర్భంలో పరిమితికి మించి భారీ యంత్రాలతో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. మైనింగ్, రెవెన్యూ శాఖల నిబంధనలను పూర్తిగా విస్మరించి కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**రాత్రివేళల్లో 'జీరో దందా' జోరు...**

రాత్రి వేళల్లో భారీ స్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. రాయల్టీ చెల్లించకుండా 'జీరో దందా' నిర్వహించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని విమర్శలు వస్తున్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం లంచాల ఆరోపణలు..**

ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖలు కళ్లుమూసుకుని చూస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. లంచాల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**స్థానికులకు ఇసుక అందని దుస్థితి...**

మండలంలో విరివిగా ఇసుక లభిస్తున్నప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, చిన్నపాటి నిర్మాణాలు చేసుకునే ప్రజలు ఇసుక కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకునే అవకాశం లేకుండా చేసి, కేవలం లారీల ద్వారానే సరఫరా జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి.

**స్టాక్ పాయింట్లు లేక ప్రజల ఇబ్బందులు...**

స్థానిక అవసరాలకు అనుగుణంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల చిన్న మొత్తంలో ఇసుక అవసరమున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్ ద్వారా ఇసుక సరఫరా సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**గిరిజనులకు ఉపాధి లేకుండా పోతుంది...**

ప్రభుత్వం ఉద్దేశించిన విధంగా గిరిజనులకు ఉపాధి కల్పించాల్సిన సొసైటీలు, వాస్తవంలో వారికి ఉపాధి ఇవ్వకుండా కాంట్రాక్టర్ల ఆధీనంలో నడుస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రజల డిమాండ్లు:**

రాంనగర్, బట్టిల గుంపు ఇసుక రాంపులపై సమగ్ర విచారణ. అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు. గిరిజనులకే ఇసుక సొసైటీల నిర్వహణ హక్కులు. స్థానిక అవసరాలకు స్టాక్ పాయింట్ల ఏర్పాటు
ట్రాక్టర్ల ద్వారా ఇసుక సరఫరా.

**రాత్రి అక్రమ రవాణాపై కఠిన నియంత్రణ...**

అశ్వాపురం మండలంలో ఇసుక అక్రమాలపై జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గిరిజనులకు న్యాయం జరిగేలా, ప్రభుత్వ ఆదాయం కాపాడేలా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది.

## హామీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉత్తంకుమార్ రెడ్డి - బిసి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లేశం

**కొల్చారం, ఏప్రిల్ 15( జనసముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా ఏడుపాయల చిన్న ఘనపూర్ ఆనకట్టకు సింగూర్ నుండి జీరో పాయింట్ ట్రీ నీటి వీధుల కోసం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సింగూర్ నీరు విడుదల చేసినందుకు వారికి కోనాపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో సింగూరు నుండి నీళ్లు విడవడం జరిగిందని, సంతోషంతో రైతులు మంజీర నదిలో కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. చక్రాల సదాశివరెడ్డి ఎలకొండ మాణిక్య రెడ్డి, బండి మల్లేశం, కాదులూరు దేవరాజు, బొడ్డు దేవయ్య, కన్నారం సామెల్, మంగలి శీను, బండి రఘుపతి, బండి శీను, చిన్నల్లి వేణు, కన్నారం గంగయ్య, కన్నరం మహేందర్, మ్యాతరి సిద్దయ్య , అంతిగారి ఏసు, మహంకాళి చంద్రు, కోనాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .






## అసత్య ప్రచారాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: అడిషనల్ ఎస్పీకి పేర్ని నాని, వల్లభనేని వంశీ ఫిర్యాదు





**గన్నవరం నియోజవర్గం ప్రతినిధి జనసముద్రం సురేష్**

మచిలీపట్నం: సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లు మరియు కొన్ని టీవీ మాధ్యమాల్లో తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలను, దుష్ప్రచారాలను ఇక సహించబోమని జిల్లా అధ్యక్షులు పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీ నాయుడును కలిసి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారికంగా ఫిర్యాదు చేశారు

**దుష్ప్రచారాలపై ఆగ్రహం:**

రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తులపై బురదజల్లే విధంగా కొన్ని మాధ్యమాలు వ్యవహరిస్తున్నాయని, ఇలాంటి అబద్ధపు ప్రచారాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

**చట్టపరమైన విచారణ:**

సోషల్ మీడియా వేదికగా ప్రజలను తప్పుదోవ పట్టించే కథనాలను సృష్టిస్తున్న వారు, వాటిని ప్రసారం చేస్తున్న యూట్యూబ్ ఛానళ్లపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ప్రజాస్వామ్య విలువలు:**

ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతారహితంగా తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, ఇలాంటి ధోరణులను అరికట్టవలసిందిగా పోలీసు యంత్రాంగాన్ని కోరారు. తమ ఫిర్యాదుపై స్పందించిన అడిషనల్ ఎస్పీ, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామని వారు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో జరిగిన 16వ రోజు పండుగ





**జనసముద్ర న్యూస్, మాచర్ల, ఏప్రిల్ 15;**

మాచర్ల పట్టణంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవ 16వ రోజు వేడుకల్లో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ కొమెర అనంత రాములు, టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వేలం పాట 151000 తెలుగుదేశం మైనార్టీ నాయకుడు ఆరిఫ్ దక్కించుకున్నాడు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 15**

లక్కిరెడ్డిపల్లి మండల తోపుడు బండ్లు. ఆటో డ్రైవర్లకు , రోడ్డుపైన పెట్టుకునే అంగళ్లు వారు గ్రామపంచాయతీ లో వేలం దక్కించుకున్న వారికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది క్రిత సంవత్సరం కూడా తెలుగుదేశం మైనార్టీ నాయకుడు షేక్ ఆరిఫ్ వేలంపాట దక్కించుకొని వీరందరికీ ఉచితంగా ప్రజలు చెల్లించాల్సిన అవసరం లేకుండా చూశాడు ఈ సంవత్సరం కూడా జరిగే గ్రామ పంచాయతీ వేలము లో. ఆరిఫ్ తన సొంత నిధులతో 151000 సొంత డబ్బులతో వేలం పాడి ఉరి ప్రజలకు ఉచితంగా గా ఇవ్వడం జరిగింది ఇక నుంచి సంవత్సరం వరకు ఆటో డ్రైవర్లలు. తోపుడు బండ్లలు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదు కూరగాయల వ్యాపారస్తులు ఆటో డ్రైవర్లు, చిన్న చిన్న అంగళ్లు వారు ఆరీఫ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం ఎంపీడీవో రెడ్డెయ్య అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె గ్రామ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## 600 బాటిల్ అక్రమ మద్యం స్వాధీనం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఏప్రిల్ 15:-**




అన్నమయ్య జిల్లా పోలీసులు మధ్యాహ్నం బురకాయలకోటమధ్య నాయనపల్లి రోడ్డులోని మద్ది నాయనపల్లి గ్రామ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించగా, పీటీ యమ్ టౌన్ కు చెందిన నాగరాజు రెడ్డి వయసు 62 సంవత్సరాలు తండ్రి పేరు దాసన్నఅనే వ్యక్తి తన కారులో అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తూ అమ్మకానికి తీసుకెళుండగా గుర్తించబడినది.

అందువల్ల సదరు వాహనాన్ని ఆపి, అందులో ఉన్న 558 (180 ml) మద్యం బాటిళ్లు మరియు 60 బీరు బాటిళ్లను , అక్రమ రవాణాకు ఉపయోగించిన హోండా వెర్నా కారును సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రంగంపేట అంబేద్కర్ యువజన చైతన్య సంఘం అధ్యక్షులు చిట్కుల గిరి.



**కొల్చారం , ఏప్రిల్ 15( జన సముద్రం న్యూస్ ):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట నూతన యువజన చైతన్య సంఘం అంబేద్కర్ యువజన చైతన్య సంఘం రంగంపేట్ నూతన అధ్యక్షునిగా చిటుకుల గిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయులుగా తలరీ మహేష్ , ప్రధాన కార్యదర్శి తలారి వంశీకృష్ణ, కార్యదర్శి గామని పురుషోత్తం, కోశాధికారి తలారి రత్నయ్య,

సలహాదారులు చిట్కుల గంగారం, బ్యాగరి సుధాకర్, మాదిగ ఎలేశం నిర్వహించడం జరిగిందని నూతన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిటుకుల గిరి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు గిరి మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవల గురించి ప్రతినిత్యం అంబేద్కర్ ఆశయాలను నిర్వహిస్తామని అధ్యక్షులు చిట్కుల గిరి తెలిపారు.

అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని ఆయన కొనియాడారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram